ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 25 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 159 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### రుణభారం ఉపశమనం కల్పించండి..

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి




# హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు

**-చెరువు శిఖంలో కట్టిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత**

**-అది పట్టాభూమి అంటూ నటుడు నాగార్జున వాదన**

**-కోర్టుకు వెళతామని ప్రకటన...ఆక్రమదారుడిని కాదని వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):** హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవారుజామున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభించారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా



### ఆక్రమణ కూల్చివేతలకే

# హైడ్రా ఏర్పాటు

**పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం**

**ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు**

**ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై డిప్యూటీ సిఎం భట్టి**



### ఆర్టీసీలో త్వరలోనే

# ఉద్యోగ నియామకాలు

**త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు -ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం**

**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):** ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని, తర్వలోనే 3035 ఉద్యోగాలను కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో టీజీఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా ఎంవోయూ చేసుకుంటుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రానివ్వకుండా,




### వరంగల్ నగర అభివృద్ధికి

# మాస్టర్ ప్లాన్

**త్వరితగతిన సిద్ధం చేయండి**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):** : వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయ సమావేశ మందిరంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టాడానికి తగు మాస్టర్ ఎ÷-లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు.



### నిర్దుష్ట ప్రదేశాల్లోనే గణేశ

# మండపాలు

**స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు**

**వివరాలను పోలీసు శాఖకు అందచేయాలి**

**కోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలి**

**గణెలిశ్ ఉత్సవాల సమన్వయ సమితి సమావేశంలో సిపి**



**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):**

వచ్చే నెల సెప్టెంబర్ 7వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభంకానున్నాయి. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగాపెద్ద ఎత్తున గణెళిష్ ఉత్సవాలు జరగనున్నాయి. ఇప్పటికే విగ్రహాల తయారీ పూర్తయి అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు వినాయక మండపాల ఏర్పాటు సైతం స్టార్ట్ అయ్యింది. వినాయక చవితికి మరో రెండు వారాల సమయం మాత్రమే ఉంటడంతో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు సంబంధిత అధికారులతో పాటు భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి ప్రతినిధులు హాజరయ్యారు

### వయనాడ్ బాధితులకు సీతక్క పరామర్శ


**20లక్షల చెక్కు స్థానిక ఎమ్మెల్యేకు అందచేత**



# విధానాల రూపకల్పనకు కులగణనే పునాది

**మిస్ ఇండియా పోటీల్లో పాల్గొనేవాళ్ల జాబితాలో దళితులకు చోటేది: రాహుల్**

ప్రయాగ్‌రాజ్, ఆగస్టు 24: దేశ వ్యాప్తంగా కులాల వారీగా జనాభా లెక్కల సేకరణ జరగాలని విపక్షనేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ శనివారం మరోసారి డిమాండ్ చేశారు. కులగణన అంటే కేవలం ఆయా వర్గాల జనాభా వివరాలను సేకరించడం మాత్రమే కాదని, అంతకుమించి విధానపర నిర్ణయాలు తీసుకోవడానికి వేసే పునాదిలాంటిదని చెప్పారు. 90% జనాభా ఇంకా దేశంలోని ప్రధాన వ్యవస్థలతో అనుసంధానం కాలేకపోయారని, అలాంటి వారి




### బంగాళాఖాతంలో మరో

# అల్పపీడనం

**కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు**



# హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు

నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. దీంతో పలు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో తోణ చర్యలు తీసుకున్న హైడ్రా వెంటనే కూల్చివేతలకు ఆదేశం ఇచ్చింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై సినీ హీరో నాగార్జున స్పందించారు. హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలు బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. అధికారులు చట్టవిరుద్ధంగా చేసిన చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఉదయం కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై కోర్టు స్టే ఇచ్చిందని తెలియజేశారు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని, తప్పుడు సమాచారంతో చట్ట విరుద్ధంగా కూల్చివేశారని మండిపడ్డారు. తాను చట్టాన్ని గౌరవించే పౌరుడినని, కోర్టు తనకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే తానే కూల్చివేతను నిర్వహించేవాడినని, తాజా పరిణామాలతో ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉందన్నారు. దీంతో తాము అక్రమాలకు పాల్పడ్డామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని నాగార్జున తన బాధను వ్యక్తం చేశారు. మాది పట్టాభూమి అని, ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని, ప్రైవేటు స్థలంలోనే భవనం నిర్మించామని చెప్పారు. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ ను హైడ్రా అధికారులు కూల్చివేసిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకున్నారు. హైడ్రా చట్టవిరుద్ధంగా వ్యవహరించిందంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కొన్ని వాస్తవాలను తెలిపేందుకు ఈ ప్రకటన చేసినట్లు వెల్లడించారు. ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని నాగార్జున పేర్కొన్నారు.

## నిర్దుష్ట ప్రదేశాల్లోనే గణేశ్

# మండపాలు

ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. నిర్థిష్ట ప్రదేశాల్లోనే గణేశుడి మండపాలు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా చూడాలని నిర్వహకులకు సూచించారు. మండపం ఏర్పాటుతో పాటు నిమజ్జనం వేళ కోర్టు ఆదేశాలు పాటించాలని చెప్పారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనానికి తగిన సంఖ్యలో క్రేన్లు ఏర్పాటు చేయాలని, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు చేపట్టాలని.. భారీ వాహనాలు సులువుగా వెళ్లేందుకు చెట్లు కత్తిరించడం వంటి పనులు చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా పూరించాలని ఉత్సవ సమితిలకు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పకడ్బందీ ప్రణాళికతో వినాయక ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గణేశ్ ఉత్సవ సమితి , ఖైరతాబాద్ గణేశ్ సమితి ప్రతినిధులు పండుగకు సంబంధించిన గుంతలు, నిర్దిష్ట ప్రదేశాలలో తగినంత వెలుతురు ఆవశ్యకత, మండపం నిర్వాహకులకు వాహనాల లభ్యత, రాత్రి నిమజ్జన సమయంలో ఆహారం , నీటి ఏర్పాట్లు తదితర సమస్యలను లేవనెత్తారు. మెటీరియల్ , సిబ్బంది, తగిన సంఖ్యలో క్రేన్లు, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు, ఏనుగులు , ఇతర భారీ వాహనాలు , చెట్లకు అవసరమైన వనరులను కేటాయించాలని చేసిన అభ్యర్థనలకు సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. కోర్టు ఆదేశాలను పాటించాలని నిర్వాహకులను కమిషనర్ కోరారు , ఉత్సవ సమితిలు ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా నింపాలని విజ్ఞప్తి చేశారు , గణేశ్ ఉత్సవాలకు ఎటువంటి ఇబ్బంది లేదా అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తుందని హామీ ఇచ్చారు. ఉత్సవాల సమయంలో భక్తులకు , ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడానికి , 2024 గణేశ్ ఉత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి వివిధ శాఖల నుండి సహకారాన్ని కోరింది.

# రుణభారం ఉపశమనం కల్పించండి..

**రుణాల రీస్ట్రక్చరింగ్‌కు సహకరించండి**
**వెనుకబడిన ప్రాంతాల నిధులివ్వండి**
**ఏపీ నుంచి రావాల్సిన బకాయిలను ఇప్పించండి**

**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):**
సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బడ్జెటేతర రుణాల రీస్ట్రక్చరింగ్‌కు సహకరించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ఢిల్లీలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమై, రాష్ట్రానికి రావాల్సిన నిధులపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాకు భేటీ వివరాలు తెలిపారు.కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులతో పాటు విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధుల గురించి గుర్తు చేశానన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు బడ్జెటేతర రుణాలు తీసుకుందని, అవి ప్రస్తుతం రాష్ట్ర ఖజానాకు పెనుభారంగా మారాయన్నారు. వాటిని రీస్ట్రక్చరింగ్ చేసి, కొంత ఉపశమనం కలిగించాలని కోరానన్నారు. గత ప్రభుత్వం అధిక వడ్డీకి రూ.31,795 కోట్ల మేర అప్పులు చేసిందన్నారు.జీతాల కంటే అప్పులపై వడ్డీకే ఎక్కువ అవుతోందన్నారు. విద్యుత్ విషయంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకి రావాల్సిన నిధుల గురించి గుర్తు చేశానన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు గత కొన్నేళ్లుగా కేంద్రం నుంచి రావాల్సిన బకాయి నిధులు ఇవ్వాలని కోరానన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అధికారుల సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు భట్టి తెలిపారు.

కేంద్రాన్ని భట్టి ఏం అడిగారంటే..
సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాల కోసం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పీఎఫ్‌సీ), రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ఈసీ) నుంచి రూ.31,795 కోట్ల బడ్జెటేతర రుణాలను ప్రభుత్వం తీసుకుంది. వీటికి 10.75 శాతం, 11.25 శాతం అధిక వడ్డీ రేట్లు అమలవుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ఈ రుణాలను రీస్ట్రక్చర్ చేసేలా ఆర్థిక సంస్థలను ఒప్పించాలి.
కేంద్ర సౌజన్య పథకాల(సీఎస్ఎస్) కింద 2024–25లో ఏపీ, తెలంగాణకు విడివిగా రావాల్సిన నిధులను పొరపాటున ఏపీకి విడుదల చేశారు. దాంతో తెలంగాణ నిధులు రూ.495.20 కోట్లు ఏపీకి వెళ్లాయి. వాటిని తిరిగి ఇప్పించాలి.ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం.. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి కింద తెలంగాణకు 2019–20 నుంచి 2023–24 వరకు నిధులు రావాలి. వీటిని వెంటనే విడుదల చేయాలి.ఆంధ్రప్రదేశ్ భవన, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డుకు సంబంధించిన రూ.455.76 కోట్లు, ఏపీ కార్మిక సంక్షేమ నిధికి సంబంధించిన రూ.9.15 కోట్లను ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు బదిలీ చేయలేదు. వీటిని బదిలీ చేసేలా కేంద్రం చర్యలు తీసుకోవాలి.ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన రూ.1,270 కోట్లను ఇప్పించండి.
వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించి 'నెట్ క్రెడిట్ క్యారీడ్ ఫార్వార్డ్ కింద ఏపీ నుంచి రావాల్సిన రూ.208.24కోట్లను ఇప్పించండి.ఉమ్మడి రాజ్‌భవన్, హైకోర్టు, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ వంటివాటిపై తెలంగాణ రూ.703.43 కోట్లు వ్యయం చేసింది. దీని కింద ఏపీ నుంచి తెలంగాణకు రావాల్సిన రూ.408.49 కోట్లు ఇప్పించండి.ఏపీ, తెలంగాణ మధ్య రూ.6,756.92 కోట్ల విద్యుత్తు బకాయిల సమస్య ఉందని కేంద్రం ప్రకటించింది. ఏపీ నుంచి తెలంగాణకు రావాల్సిన బకాయిలు రూ.24,132 కోట్ల వరకు ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించండి.విభజన సందర్భంలో మాకు 61 ఐపీఎస్ పోస్టులే ఇచ్చారు. ఆ సంఖ్యను పెంచాలి.

**తీగల బ్రిడ్జిని పూర్తి చేయండి**
**గడ్కరీకి జూపల్లి వినతి**

కృష్ణా నదిపై సోమశిల(తెలంగాణ)–సంగమేశ్వర (ఆంధ్ర ప్రదేశ్) మధ్య డబుల్ డెకర్ కేబుల్ ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.1,082.56 కోట్లతో నిర్మించ తలపెట్టిన తీగల వంతెన నిర్మాణం వివిధ కారణాల వల్ల రెండేళ్లుగా పెండింగ్‌లో ఉందని తెలిపారు. బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుల గురించి గడ్కరీతో జూపల్లి సుదీర్ఘంగా చర్చించారు.శనివారం ఢిల్లీలోని గడ్కరీ నివాసంలో ఆయనతో మంత్రి జూపల్లి భేటీ అయ్యారు. తీగల వంతెన నిర్మాణంతో రెండు రాష్ట్రాల్లో పర్యావరణ, దేవాలయ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, తెలంగాణ నుంచి తిరుపతికి 70–80 కి.మీ. దూరం తగ్గే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు అలంపూర్ ఎక్స్ రోడ్ (ఎన్‌హెచ్–44) నుంచి నల్లగొండ (ఎన్‌హెచ్–565) వరకు ఉన్న 203.5 కి.మీ రోడ్డును జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐకానిక్ బ్రిడ్జిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, సెప్టెంబరు నెలాఖరులోగా టెండర్లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని జూపల్లి చెప్పారు. కాగా, తెలంగాణలో పర్యాటక రంగ అభివృద్ధికి చేయూతనివ్వాలని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. షెకావత్ క్యాంపు కార్యాలయంలో ఆయనతో జూపల్లి భేటీ అయ్యారు. అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో మంత్రి జూపల్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

ప్రభుత్వం త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు చేస్తామన్నారు.
ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలకు అందించడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఆర్టీసీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఆర్టీసీని పట్టించుకోలేదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్టలక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కాచె÷–లలెల్లకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు. ఇంటర్నల్ ట్రాన్స్పరెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ. ఉద్యోగులు బాధ్యత పనిచేసి, ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంత రం ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చాల్సిందే

**రైతురుణమాఫీ పూర్తిగా అమలు చేయాలి**
**భూమాత పోర్టల్‌పై ప్రజల్లో చర్చ పెట్టాలి**
**పూర్తిస్థాయి రుణమాఫీ కోసం 29న ధర్నాలు**
**మీడియాతో సిపిఎం నేతలు తమ్మినేని, బివి రాఘవులు**

**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):**
ఎక్కడ అక్రమాలు ఉన్నప్పటికీ కూల్చివేయడం మంచి నిర్ణయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. హైడ్రాపై సీపీఎం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో శనివారం మీడియాతో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్ మాదిరి కాకుండా.. ఆక్రమణలు మొత్తం కూల్చివేయాలని చెప్పారు. ఆక్రమణలు చేస్తున్న వారికి అనుమతించిన అధికారులను కూడా శిక్షించాలని చెప్పుకొచ్చారు. భూమాత పోర్టల్‌పై రైతుల్లో చర్చ పెట్టాలని అన్నారు. రుణమాఫీని పక్కదోవ పట్టించటానికి మంత్రులు, సీఎంలు, మాజీ సీఎంలు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తే రూ.31,000 కోట్లు ఖర్చు అవుతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పారని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పుడు రూ. 18,000 కోట్లు రుణమాఫీ చేసి పూర్తిగా రుణమాఫీ అయ్యింది అంటే ఎలా? అని ప్రశ్నించారు. రుణమాఫీకి రేషన్ కార్డు అవసరం లేదని రేవంత్ రెడ్డి నోటిమాట చెప్పారని అన్నారు. కానీ రుణమాఫీ కావాలంటే అధికారులు రేషన్ కార్డు అడుగుతున్నారని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలుఅమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29తేదీన రెవెన్యూ కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తున్నామని తమ్మినేని వీరభద్రం తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎం పర్యటనలు ఉంటే తమ సీపీఎం నేతలను ముందస్తు అరెస్ట్ చేశారని తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలు ఉంటే కూడా ముందస్తు గా సీపీఎం నేతలను అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ అవలంబించిన విధానాలను కాంగ్రెస్ కొనసాగాస్తుందని ఆరోపించారు. రెండు గ్రామాల్లో రుణమాఫీపై స్టడి చేశామని తెలిపారు. 1100 మందికి 300మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్. బీజేపీని వదిలేసి బీఆర్ఎస్ వెంట పడుతుందని తెలిపారు. దీని వల్ల కాంగ్రెస్ నష్ట పోతుందని.. గతంలో కూడా బీఆర్ఎస్ ఇలాగే నష్టపోయిందని తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. బీజేపీ మతతత్వ ఆలోచనలను కొనసాగిస్తుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు తెలిపారు. వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరణ చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారని అన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో అభ్యంతరకరమైన మార్పులు తీసుకు రావాలని బీజేపీ చూస్తుందని విమర్శలు చేశారు. వక్ఫ్ బోర్డులో ఇతర మతస్తులను కమిటీలో పెట్టాలని చూస్తున్నారని విమర్శలు చేశారు. మతాల మధ్య విభజన తేవాలని బీజేపీ చూస్తోందని ఆరోపణలు చేశారు. ÷ాబోయే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందాలని బీజేపీ కుట్రకు పాల్పడుతోందని విమర్శించారు. ఉత్తరాఖండ్‌లో తీసుకువచ్చిన బిల్లు చాలా ఘోరంగా ఉందని అన్నారు. దేశంలో అగ్రీస్ యాక్ట్ అమలు చేయాలని కేంద్రం చూస్తుందని అన్నారు. ఈ యాక్ట్‌తో రైతుల డేటా అంత ప్రైవేట్ కంపెనీల పరం అవుతుందని అన్నారు. నల్ల చట్టాలను పరోక్షంగా అమలు చేయాలని బీజేపీ పనిగట్టుకుందని ధ్వజమెత్తారు.

## ఆక్రమణ కూల్చివేతలకే

# హైడ్రా ఏర్పాటు

న్యూఢిల్లీ,ఆగస్ట్24(అక్షరం న్యూస్):
హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థించారు. గత కొన్నేళ్లుగా రాజధానిలో చెరువులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి అక్రమ నరి÷–మాణాలు చేప్టారని అన్నారు. వీటిని కూల్చేయడం సరైందేనని అంటూ..ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ అని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# వయనాడ్ బాధితులకు సీతక్క పరామర్శ

**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):**
ఆపదలో ఉన్నామంటే నేనున్నాంటూ ఆదుకునే మంత్రి సీతక్క మరోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. ఇటీవల ప్రకతి భీభత్సానికి అతలాకుతులమైన కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితులకు ఆమె ఆర్థిక సహాయం చేశారు. వయనాడ్ జిల్లాలో శనివారం మంత్రి సీతక్క పర్యటించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలిసి ఆమె ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం ఆమె సేకరించిన రూ.20 లక్షల చెక్‌ను స్థానిక ఎమ్మెల్యే టి సిద్దికికి అందించారు. చెక్?తో పాటు దుస్తులు, నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు.కొండచరియల కింద పడి గుర్తు పట్టలేనంతగా మారిపోయిన వందల మృతదేహాలను సాముహిక ఖననం చేసిన ముండక్కై స్మశాన వాటికలో మృతులకు సీతక్క శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొందరు మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కాగా, ఇటీవల వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకృతి విలయతాండవం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తగా.. కొండ చరియలు విరిగిపడి కొన్ని గ్రామాలకు గ్రామాలే నేలమట్టం అయ్యాయి. ఈ విషాద ఘటనలో దాదాపు 400 మందికి పైగా మృతి చెందగా.. వెయి మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రకృతి భీభత్సం వల్ల కొన్ని వందల కుటుంబాల గూళ్లు చెదిరిపోయాయి.

# విధానాల రూపకల్పనకు కులగణనే పునాది

స్థితిగతులు తెలుసుకోవాలంటే కులగణన జరపాల్సిందేనని చెప్పారు. చాలా మందికి పాలనా యంత్రాంగం, న్యాయ వ్యవస్థ, మీడియా రంగాల్లో చోటు దక్కడం లేదని అన్నారు. వారికి నైపుణ్యం, విజ్ఞానం ఉన్నా వ్యవస్థల్లో భాగస్వామ్యం కాలేకుండా దూరంగా ఉంటున్నారని, అలాంటి వారి అభివృద్ధి కోసమే కులాల లెక్కలు కావాలని డిమాండు చేస్తున్నామని చెప్పారు.మిస్ ఇండియా పోటీల్లో పాల్గొనేవారి జాబితాలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీల్లో ఎవ్వరికీ చోటు కల్పించకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. శనివారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో ప్రసంగిస్తూ కులగణన ఆవశ్యకతను రాహుల్ వివరించారు.

"కులాల లెక్కలు లేకుండా వాస్తవ రూప ప్రణాళికలను రూపొందించలేం. విధానాల రూపకల్పనకు రాజ్యాంగం ఓ గైడ్‌గా ఉపయోగపడుతోంది. సామాజిక–ఆర్థిక వివరాలను వెల్లడించే కులగణన రెండో గైడ్‌గా పనికొస్తుంది.
కుల గణన ద్వారా రాజ్యాంగాన్ని కాపాడాలన్నదే మా ప్రయత్నం. రాజ్యాంగాన్ని పేదలు, కూలీలు, గిరిజనులే కాపాడుతున్నారు....(అదానీలు కాదు)...అయితే ఆ 90 శాతం మందికి భాగస్వామ్య హక్కులు లేకపోతే రాజ్యాంగానికి రక్షణ ఉండదు" అని వ్యాఖ్యానించారు.దేశ ప్రజలు కులగణనకు అనుకూలంగా ఉన్నారని, ప్రధాని దీన్ని అమలు చేయకతప్పదని అన్నారు. ఒకవేళ అమలు చేయకపోతే మరొకరు ప్రధాని అవుతారని వ్యాఖ్యానించారు. తర్వాత ఆయన ట్వీట్ చేస్తూ సమాజాన్ని ఎక్స్‌రే తీయడానికి కులగణన ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థల్లో ఏ వర్గాలకు ఎంత భాగస్వామ్యం ఉందన్న డాటాను తెలుసుకోవచ్చని చెప్పారు.

## బంగాళాఖాతంలో మరో

# అల్పపీడనం

విశాఖపట్నం,ఆగస్ట్24(అక్షరం న్యూస్): బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. జార్ఖండ్ పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో రాగల 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రెండు రోజుల్లో ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, ఉత్తర బంగాళాఖాతంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఆక్రమణల కూల్చివేత సబబే

### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై మంత్రి జూపల్లి

న్యూఢిల్లీ,ఆగస్ట్24: హైదరాబాద్ తుమ్మిడి చెరువులో నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా శనివారం కూల్చివేయడాన్ని మంత్రి జూపల్లి సమర్థించారు. ఆక్రమణలు చేసిన వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. శనివారం ఉదయం నుంచి ఈ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేసారు. ఎన్ కన్వెన్షన్‌పై గతకొంతకాలంగా పెద్దఎత్తులో ఫిర్యాదులు వస్తుండటంతో చర్యలు చేపట్టారు. అయితే, ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు.
ప్రభుత్వ ఆస్తులు ఎవరు ఆక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అని తెలిపారు. వ్యవస్థలు తమ పని తాము చేస్తాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల తప్పిదాలను భవిష్యత్ తరాలకు ఇవ్వకుండా సరి చేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఢిల్లీలో మంత్రి జూపల్లి పర్యటిస్తున్నారు. అనంతరం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఈరోజు ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ టూరిజం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి తెలంగాణ అనుకూలంగా ఉందని వివరించారు. ఎకో, మెడికల్, టెంపుల్ టూరిజం అనుకూలంగా తెలంగాణ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి కోసం చాలా నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. నిధులు కూడా కేటాయించాలని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం టూరిజంలో 9వ స్థానంలో ఉందని అన్నారు. .

# ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు అందజేయండి

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.24/అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగాఏర్పాటు చేస్తున్న ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై మేధావులు సలహాలు సూచనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు.

శనివారం ఐడిఓసి లోని సమావేశ హాలులో రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, పాత్రికేయులు, నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దీనిలో భాగంగానే నూతన రెవెన్యూ చట్టం 2024 ముసాయిదా బిల్లు రూపొందించిందని కలెక్టర్ వివరించారు. నూతన చట్టం రూపకల్పనలో రైతులను, ప్రజలను మేధావులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వర్క్ షాప్ లు నిర్వహించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. బిల్లు అంశాలు, రైతుల భూ రికార్డులు పకడ్బందీగా ఉండాలని ఉద్దేశంతో ముసాయిదా బిల్లుపై మేధావులు విద్యావేత్తలు, రెవెన్యూ అధికారులు, రిటైర్డ్ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు, రైతులు, రైతు సంఘం నాయకులు, తమ సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. రైతులు మాట్లాడుతూ చట్ట మార్పు చేసేటప్పుడు భూ సర్వే నిర్వహించాలని, భూమిపై ఉన్న రైతులు మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ ఉండాలని, పాత చట్టాలను మార్చి, కొత్త చట్టాలలో ప్రతి సంవత్సరం పహానీలలో నమోదు ఉండాలని, శిస్తు వసూలు మళ్లీ పెట్టాలని, కాస్త కాలం ఉండాలని, ఆర్వోఆర్ ను సవరించాలని, పొజిషన్ కాలం ఉండాలని కబ్జా ఉన్న రైతులకే పట్టా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కొత్త చట్టం గురించి తెలపాలని, గ్రామాల వారిగా ఉన్న సర్వే నెంబర్లలో భూమి ఎక్కువగా ఉంటుందని సరిచేయాలని, భూమి అమ్మిన వారి పేర్లను తొలగించాలని, ధరణి పోర్టల్ వల్ల రైతులకు చాలా నష్టం జరిగిందని దాన్ని తీసేయాలని, ఈ చట్టం ద్వారా గతంలో జరిగిన తప్పులు మళ్ళీ జరగకూడదని, భూములను మ్యాపింగ్ చేయాలని, రైతుబంధు తీసుకుంటున్న రైతుల భూములను పరిశీలించాలన్నారు. ఆధార్ నమోదుతో పాటు మరేదైనా కార్డు కంపల్సరిగా తీసుకోవాలని, కొత్త చట్టంలో అప్పీల్ ఉండాలని, పొజిషన్ కాలం కూడా ఉండాలని, ప్రభుత్వం చట్టంపై రైతుల అభిప్రాయాలు తీసుకొని చట్టం చేయడం చాలా సంతోషంగా ఉందని, సాదా బైనామా చేసే అధికారం డివిజన్ అధికారులకు ఇవ్వాలని, గిఫ్ట్ రిజిస్ట్రేషన్ లో సర్టిఫికెట్స్ అన్ని అప్లోడ్ చేయాలని, జమాబందీ



జరగాలని, ఏ రైతు అప్పిలైన జిల్లా లెవల్లో అయిపోవాలని, గ్రామాల వారీగా రికార్డులు చేపట్టాలని, భూ సమస్యల అప్పిలేటదారిటీ జిల్లా స్థాయిలో ఉండేలా చూడాలని, ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి నియమించాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశానికి రానివారు, నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే ror2024-rev@telangana.gov.in వెబ్ సైట్ లో అప్లోడ్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్ బార్ అసోసియేషన్ సభ్యులు సోమేశ్, తాసీల్దార్లు, న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది, అరిటైర్డ్ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తొలి దశ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం నిరహారదీక్షకు సిద్ధం

## ఉద్యమకారుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం.. అవమానించినట్లుగా ఉంది

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.24/ అక్షరం న్యూస్**

తొలిదశ 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక లాఠీ దెబ్బలు తిన్నామని, ఆనాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలను చేశామని, ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేజీఎస్. మాథ్యూస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం పట్టణం బస్టాండ్ సెంటర్లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు ఇంటిస్థలం ఇస్తామని నాయకులు వాగ్దానం చేశారని, ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారని ఈ సంధర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు తొమ్మిది నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆ దిశగా ప్రక్రియ చేపట్టకపోవడం బాధకరమన్నారు. ఇప్పటికే అనేక మంది మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యలను లిఖితపూర్వంగా వినతిపత్రం అందజేశామని, అయినప్పటికీ సంబంధిత ప్రజాప్రతినిధులు ఉద్యమకారుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తమను అవమానించినట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి 1969 తొలి దశ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళినవారికి, మరణించిన కుటుంబసభ్యులకు న్యాయం చేయాలని, అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 250గజాల ఇంటింస్థలం, ప్రస్తుతం జీవించి ఉన్న ఉద్యమకారులకు రూ.25వేల పెన్షన్తో పాటు, ఉచిత వైద్యం, బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోసారి స్థానిక



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి సమస్యలను విన్నవిస్తామని, సమస్యల పట్ల సానుకూల వైఖరి రానిపక్షంలో ఉద్యమకారులంతా ఏకమై జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరహారదీక్ష చేస్తామని ఈ సంధర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో తొలి దశ ఉద్యమకారులు జయరాజ్, రాంచందర్, గౌస్, లక్ష్మీనారాయణ, కామేశ్వరరావు, వీరస్వామి, కామేశ్వరరావు, యాదగిరి, క్రి సాంబయ్య, సత్యనారాయణ, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదంలో దంపతులపై దాడి

## దాడిచేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 24(అక్షరం న్యూస్):**

వ్యవసాయ భూముల వద్ద పశువుల కోసం వాడుకుంటున్న ప్రభుత్వ స్థలంలో జరిగిన గొడవ దంపతులపై దాడికి దారితీసింది. బాధితులు మెరుగు రాజయ్య, మెరుగు శోభ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగపూర్ గ్రామంలో మెరుగు రాజయ్య, మెరుగు శోభ వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. తమ పాడి పశువులను వీరి భూమి పక్కనే ఉన్న స్థలంలో పశువుల కొట్టం ఏర్పాటు చేసుకుని వాడుకుంటున్నారు. ఆ భూమిని మీరు వాడుకోవద్దని అదే గ్రామానికి చెందిన బరిగె మీనయ్య అతని భార్య స్వరూప, కొడుకు విజయ్ అభ్యంతరం తెలిపారు. ఇది ప్రభుత్వ స్థలమని మేము వాడుకుంటే మీకు అభ్యంతరం ఎందుకని రాజయ్య దంపతులు అడిగారు.సదరు భూమి మాకు కావాలని తిడుతూ శుక్రవారం నాడు రాజయ్య అతని భార్య శోభను కొట్టారని వాపోయారు.కాగా బాధితుడు మెరుగు రాజయ్య దంపతులు అదేరోజు సాయంత్రం ములుకనూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తన వ్యవసాయ భూమి పక్కనే ఉన్న కొంత ప్రభుత్వ భూమిని సుమారు 20 ఏండ్లుగా వాడుకుంటున్నానని, పశువుల పాక, గడ్డివాము, కల్లం బండ ఏర్పాటు చేసుకున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు భూమికి సంబంధంలేని వ్యక్తి బరిగె మీనయ్య, ఈ ప్రభుత్వ భూమి తమదని మీకు ఈ భూమితో సంబంధం లేదని మెరుగు రాజయ్య



దంపతులపై దాడి చేసారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మీడియాతో బాధితులు రాజయ్య అతని భార్య శోభ మాట్లాడారు. తనతో పాటు చుట్టుపక్కల భూముల వాళ్ళు కూడా ఈ ప్రభుత్వ భూమిలో పశువుల పాకలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు.ఈ స్థల వివాదంపై శనివారం భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లినట్లు బాధితులు తెలిపారు. సోమవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్ లను పంపించి విచారణ చేపడతామని తెలిపారు.

# సమాచార కమీషన్ల నియామకం చేపట్టాలి

## ప్రజాస్వామ్య దేశంలో పౌరుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్


**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఆగస్టు.24/ అక్షరం న్యూస్:**



రాష్ట్ర సమాచార శాఖ లో ఖాళీగా ఉన్న చీఫ్ కమీషనర్,సమాచార కమీషనర్లను వెంటనే నియమించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సమాచార చీఫ్ కమీషనర్ పదవీ బాధ్యతలు గత ఏడాది ఏప్రిల్ లో ముగిసినా గత ప్రభుత్వం కొత్తవారిని నియమించలేదు. సభ్యులుగా ఉన్న ఐదుగురి పదవీ కాలం ఫిబ్రవరి 24తో ముగిసిపోయిందని. దీంతో చీఫ్ కమీషనర్,కమీషనర్లు లేకుండా మొత్తం రాష్ట్ర సమాచార కమీషన్ నిర్వీర్యంగా ఉండిపోయిందన్నారు. దీంతో ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారీతనం కనిపించడం లేదని,సమాచారం అడిగితే దాపరికం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పౌరుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని అప్పుడే పాలనలో పారర్శకత, జవాబుదారీతనం ఉన్నట్టు. రహస్యం, దాపరికం ఉంటే అది ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు,సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకునే అధికారం సమాచార హక్కు చట్టం కల్పించిందని కానీ ఆర్టీఐ ద్వారా సమాచారం కోరినా అదికారులు ఇవ్వడం లేదని ఆరోపించారు. మార్పుకోసం అధికారంలోకి వచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచినా సమాచార కమీషన్ల నియామకం చేపట్టలేదని, వెంటనే సమాచార కమీషన్ల నియామకం చేపట్టాలని కోరారు.

# ఎన్టిపిసి డైరెక్టర్ ( హెచ్ ఆర్) గా అనిల్ కుమార్ జడ్లీ బాధ్యతల స్వీకరణ

**జ్యోతి నగర్ ఆగస్టు 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టీపీసీ లిమిటెడ్ డైరెక్టర్ (మానవ వనరులు)గా అనిల్ కుమార్ జడ్లీ శుక్రవారం ఢిల్లీలోని కేంద్ర కార్పొరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన సంస్థలో చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్)గా పనిచేశాడు. అతను తన పదవీ విరమణ తేదీ వరకు అంటే జూన్ 30, 2029 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, ఏది ముందైతే అది ఆ పదవిలో కొనసాగుతారు. మార్చి 27న జరిగిన ఎంపిక సమావేశంలో పి ఈ ఎస్ బి సెలక్షన్ ప్యానెల్ ఇంటర్వ్యూ చేసిన 12 మంది అభ్యర్థుల జాబితా నుండి ఎన్టీపీసీ లిమిటెడ్ డైరెక్టర్ (హెచ్ఆర్) పదవికి జడ్లీ సిఫార్సు చేయబడింది. తదనంతరం, కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది. అతని నియామకం ఆగస్టు 20 నుంచి ప్రారంభించారు.జడ్లీ 1993లో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా తన వృత్తిని ప్రారంభించాడు మరియు సంస్థ యొక్క మానవ వనరుల విభాగం విధుల్లో ఉన్నత స్థాయికి ఎదిగాడు. అతను గర్వాల్ విశ్వవిద్యాలయం నుండి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు ఎండి ఐ, గుర్గావ్ నుండి హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్లో బిజినెస్ మేనేజ్మెంట్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా చేసాడు. జెట్లీ (పారిస్, బెర్లిన్ మరియు టురిన్) నుండి నిర్వహణ మరియు నాయకత్వ శిక్షణ ఇన్పుట్లను కూడా పొందాడు. కొంతకాలం రామగుండం ఎన్టిపిసి లో కూడా ఆయన విధులు నిర్వహించారు. జెట్లీ నియామకం పట్ల ఎన్టిపిసి జాతీయ ద్వైపాక్షిత కమిటీ సభ్యుడు ఐఎన్టీయూసీ జాతీయ నేత బాబర్ సలీం పాషా హర్షం వ్యక్తం చేశారు. నియామకం పట్ల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏ రామ్ కిషన్ రామ్ నారాయణ సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ మాజీ కార్యదర్శి హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ ఉపేందర్ అభినందించారు.


# గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలి

## జ్వరాలతో బాధపడే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవాలి

## గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు డిఎంహెచ్ఓ డాక్టర్ : భాస్కర్ నాయక్

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం ఆగస్టు.24 అక్షరం న్యూస్**

గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దృష్టికి వచ్చిందని, పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ హెచ్చరించారు. ప్రథమ చికిత్సలు అందించేందుకు కూడా ప్రభుత్వ అనుమతుల తీసుకోవాలని, అర్హతకు మించి తమ వద్దకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, హేవి ఫ్లూయిడ్స్ ఎక్కించడం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. సాధారణ జ్వరం అంటూ వస్తె డెంగ్యూ జ్వరం అంటూ కొంతమంది ఆర్ఎంపీలు రోగులను దోచుకుంటున్నారని , అలాంటి వారిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విచారణ చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ఆర్ ఎంపీలు నడిపే ప్రథమ చికిత్సా కేంద్రాలను సీజ్ చేయడం జరిగిందని, తమ వద్దకు డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాలతో బాధపడే వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలని సూచించారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాలతో బాధపడుతూ ఆర్ ఎంపీల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని , ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి సమయానికి చికిత్స తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ దేయం

## ఎమ్మెల్యే విజయ రమణారావు




**ఓదెల/పెద్దపల్లి జులై 24(అక్షరం న్యూస్)**

గ్రామాల అభివృదే కాంగ్రెస్ పార్టీ దేయం ఎక్కడ ఏ సమస్య వచ్చినా పనిచేయడం కోసం మీ విజ్జన్న ఉన్నాడని మర్చిపోవద్దు శనివారం ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామం నుండి గుండ్ల పల్లె వరకు 10 లక్షల తో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామాల అభివృదే మా ధ్యేయమని ఎక్కడ. అవసరం. ఏదైనా ఉన్నదో అక్కడ పనిచేయడం కోసం పనిచేసే మీ విజ్జన్న ఎమ్మెల్యేగా ఉన్నాడన్న విషయం మర్చిపోవద్దని ఎన్నికల్లో చెప్పిన దాన్ని ప్రకారం ప్రతి ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చుకుంటున్నామని మేము అధికారంలోకి రాగానే వడ్లు కొనుగోలు కేంద్రాలలో ఒక్క గింజ కటింగ్ లేకుండా కొనే బాధ్యత నాదని అప్పుడు చెప్పినానని అది ఇప్పుడు తూచా తప్పకుండా నెరవేస్తున్నానని అన్నారు మానేరు ఇసుక రీచ్ లతో విపరీతమైనటువంటి ఇసుక రవాణా జరిగిన మాట వాస్తవం ఇప్పుడు అలాంటిది జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన క్రాప్ లోన అర్హులైన ప్రతి రైతు కు మాఫీ అయ్యేవిధంగా ఈ విజ్జన్న ముందుండి తీసుకొస్తాడని అన్నారు అదేవిధంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లి అన్ని విధాల మౌలికమైన సౌకర్యాలు కల్పించడమే నా యొక్క సంకల్పమని అన్నారు క్రాప్ లోని విషయంలో హరులైన ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని ఎవరు అధైర్యపడవద్దని భరోసా కల్పించారు

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి నాయకులు పిట్టల రవికుమార్ గుండేటి ఐలయ్య యాదవ్ గోపు నారాయణరెడ్డి బైరి రవి గౌడ్ చొప్పరి రాజయ్య ముప్పాల శంకర్ పడాల రాజు రాగిటి రవీందర్ రెడ్డి అంబటి కర్ణాకర్ రెడ్డి తో పాటు గ్రామ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 24(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో శనివారం హోమియోపతి ఆధ్వర్యంలో ఉచిత వృద్యాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ పీ.హెచ్.సీ హోమియోపతి వైద్యురాలు డాక్టర్ ఆర్.సరిత మాట్లాడుతూ మధుమేహం, రక్తపోటు,మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు,నడుము నొప్పి అజీర్తి,కడుపులో మంట, మలబద్ధకము, అర్షమొలలు దగ్గు, దమ్ము, స్త్రీ సంబంధిత, మూత్ర సంబంధిత మొదలగు వ్యాధుల కోసం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో హాజరైన వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే సీజనల్ జ్వరాల పై కూడా సర్వే నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరితతో పాటు హోమియోపతి సిబ్బంది ఎస్.రమేష్ , ఎన్.శ్రీనివాస్ జి.పుతిలి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ చేస్తామన్న రైతు రుణమాఫీ పై సిపిఐ నేత కోడేం స్వామి ఫైర్

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 24(అక్షరం న్యూస్)**




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీపై సిపిఐ ఓదెల మండల కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు లికోడెం స్వామిలి ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసానికి పాల్పడుతోందని అన్నారు. “రుణం తీరలే, రైతు బతుకు మారలే.. ! స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) లెక్క రూ. 49,500 కోట్లు. కేబినెట్ భేటీలో చెప్పింది రూ. 31 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించింది. రూ. 26 వేల కోట్లు 3 విడతల వారీగా కలిపి ఇచ్చింది రూ. 17933 కోట్లు. ఒకే విడతలో రెండు లక్షల రైతు రుణమాఫీ జరిగిందన్నారు.

డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని మాట తప్పారని విమర్శించారు. తొలుత రూ.40 వేల కోట్లతో మాఫీ అంచనాలు వేసి ఇప్పుడు కేవలం రూ. 27 వేల కోట్లకే పరిమితం చేయడం ఏంటని స్వామి ప్రశ్నించారు. జులై రాగానే లబ్ధిదారుల్లో సగానికిపైగా రైతులకు కోత విధించి మాఫీ అమలు చేశారని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేసింది. తొలి విడతలో లక్ష వరకు, రెండో విడతలో లక్షన్నర వరకు, మూడో విడతలో రూ. 2 లక్షల వరకున్న బకాయిలను మాఫీచేసింది. అయితే ఈ కేటగిరీల్లో ఇంకా కొందరు రైతులు మిగిలిపోయారు. రేషన్ కార్డులులేని, సాంకేతిక సమస్యలతో అనర్హుల జాబితాలో చేరిన రైతులకు ఇంకా రుణమాఫీ చేయాల్సి ఉంది. ఈ మూడు కేటగిరీల్లో కలిపి ఇప్పటివరకు 22,22,067 మంది రైతులకు రూ. 17,869.26 కోట్లు మాఫీచేశారు. రెండు లక్షల కంటే ఎక్కువ అప్పు ఉన్న రైతులతోపాటు, మొదటి మూడు స్లాబుల్లో మిగిలిపోయిన రైతులకు నాలుగో విడతలో రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా నెల రోజుల క్రితం ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించింది. జూలై 15న మార్గదర్శకాలతో కూడిన జీవోను విడుదల చేసింది. జూలై 18న మొదటి విడత, జూలై 30న రెండో విడత, ఆగస్టు 15న మూడో విడత రుణమాఫీ చేసిందనీ, కానీ చాలా మంది రైతులకు రుణమాఫీ కావడం లేదన్నారు.

ఇక పెద్దపెల్లి జిల్లా విషయానికి వస్తే ప్రతి మండలంలో అనేక గ్రామంలోని రైతులకు రుణమాఫీ కాలేదని రైతులు అధికారుల చుట్టూ, కార్యాలయాల చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను మోసం చేయకుండా తక్షణమే రుణమాఫీ చేయాలని సిపిఐ పక్షాన డిమాండ్ చేస్తున్న లేనియెడల అన్ని మండలాలను కలుపుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విస్డం పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...!

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థుల వేషాధరణ.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్ట్ - 24 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపం విస్డం చిల్డ్రన్స్ పాఠశాలలో శనివారం రోజున ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషాధరణ ధరించి, ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి.ఈ వేడుకల్లో విద్యార్థుల వేషాధరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# పదునెక్కుతున్న హైడ్రా కోరలు !

హైడ్రాకు అభినందనలు..అక్రమణ కూల్చివేతలు అభినందనీయం. హైదరాబాద్ రూపురేఖలు మార్చి, అక్రమంగా చెరువులు ఆక్రమించిన వారిని ఊచలు లెక్కపెట్టేలా చేయాలి. కేవలం ఆక్రమణలు కూల్చడం కాదు...ఆక్రమించిన వారికి జరిమానాలు వేయాలి. ఈ క్రమంలో మైడ్రా కూల్చివేతలపై సర్వత్రా హర్షాతి రేకాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సినిమా హీరోలంటే చట్టానికి అతీతులమని అనుకుంటారు. డబ్బులు, పలుకుబడి ఉండడంతో ఏదైనా చేయొచ్చని భావిస్తుంటారు. అనేకమంది హీరోలు, సినిమా వాళ్లు అలాగే చేస్తూ వస్తున్నారు. డ్రగ్స్ విషయంలో అనేకమందికి సంబంధాలు ఉన్నట్లుగా బయట పడుతూనే ఉంది. కానీ ఇటీవలే ఉక్కుపాదం మోపడంతో మెల్లగా అక్రమాలు బయటపడుతున్నారు. అలాగే భూ ఆక్రమణల విషయంలోనూ గతంలోనే ఆరోపణలు వచ్చినా..గత కెసిఆర్ ప్రభుత్వ కక్కుర్తి కారణంగా అంతా సేఫ్‌గా ఉన్నారు. ఇందులో నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూడా ఉంది. అయితే అప్పట్లో నాగార్జున కెసిఆర్‌ను కలవడంతో ఆ వ్యవహారం అప్పటితో ఆగిపోయింది. ఇదంతా ఎలా జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. కెసిఆర్ తీరుపైనా విమర్శలు వచ్చాయి. ఆ తరవాత నాగార్జుల సైలెంట్ అయ్యారు. కెసిఆర్ హయాంలో అక్రమ కట్టడాల కూల్చివేత అన్నది కేవలం బెదరింపులకే అని తేలిపో యింది. అలాగే రామోజీ ఫిల్మ్ సిటీని వెయ్యి నాగళ్లతో దున్నిస్తానని ఆనాడు కెసిఆర్ సవాల్ చేశారు. అధికారంలోకి వచ్చాక....రామోజీ నేరుగా సచివాలయానికి వచ్చారు. కెసిఆర్‌ను కలిశారు... వెళ్లారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో అసైన్డ్ భూముల ఆక్రమణలపై కెసిఆర్ ఏనాడూ నోరు మెదపలేదు. గత ప్రభుత్వ హయాంలో అన్నీ ఆక్రమణలే. రైతులను బెదిరించి భూములు గుంజుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కబ్జాలు అనేకం ఉన్నాయి. అక్రమాలు అనేకం ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక హైడ్రా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఆక్రమణలను తొలగించడం, అక్రమ నిర్మాణాలను కూల్చడం వంటివి చేపట్టారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపారు. దీంతో ఒడ్డునపడ్డ చేపల్లా ఆక్రమణదారులు గిలాగిలా కొట్టుకుంటున్నారు. అందుకే రూల్ ఫర్ ఆల్ అంటోంది రేవంత్ సర్కార్. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించమని తేల్చి చెబుతోంది. అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తామని ప్రకటించింది. ఆ మేరకు చర్యలు తీసుకుంటుంది. అక్రమ నిర్మాణాల జాబితాను హైడ్రా అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. మాదాపూర్‌లో ఉన్న ఎన్ కన్వెన్షన్‌లో కొంతభాగం ఆక్రమించిందే. దాంతో ఆ నిర్మాణాలను అధికారులు కూల్చి వేసారు. హీరో నాగార్జున నల్ల ప్రీతమ్ రెడ్డితో కలిసి మాదాపూర్‌లో ఎన్3 ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించారు. మొత్తం 10 ఎకరాల్లో 2015లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగింది. ఇందులో 1.12 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. 2 ఎకరాలు బఫర్ జోన్‌ను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఇదే అంశంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. దాంతో హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు. చెరువు లేదంటే జలాశయంలో పూర్తిస్థాయి నిల్వ సామర్థ్య పరిధిని ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) అంటారు. వర్షాకాలంలో నీటితో నిండితే లేదంటే వరద నీటితో నిండితే ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌ను నిర్మాణ సమయంలో నిర్ధారించారు. వర్షం లేకున్నా ఆ ప్రాంతం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టా భూములు ఉన్నా సరే.. నీళ్లు లేని సమయంలో వ్యవసాయం చేసుకోవచ్చు. నీరు ఉంటే ఆ భూములను వదిలేయాల్సి ఉంటుంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టొద్దనే కఠిన నిబంధన ఉంది. నది పరీవాహక ప్రాంతంలోకి వరదనీరు సక్రమంగా వస్తూనే.. కలుషితం కాకుండా ఉండాలి. ప్రతి నీటి వనరును, విస్తీర్ణం ఆధారంగా బఫర్‌జోన్‌గా

నిర్ధారిస్తారు. 25 హెక్టార్లు, అంతకుమించి విస్తీర్ణంలో ఉన్న చెరువు,జలాశయాలు బఫర్‌జోన్ నిర్ధారణకు 30 మీటర్లను ప్రామాణికంగా తీసుకుంటారు. జంట జలాశయాల పరిధి చుట్టూ ఎఫ్‌టీఎల్‌ను అనుకొని 30 మీటర్లు అంటే వంద ఫీట్లు బఫర్‌జోన్‌గా ఉంది. ఇక్కడ సాగు సంబంధిత కార్యకలాపాలు మాత్రమే చేపట్టాలి. ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు చేపట్టొద్దని నిబంధనల్లో స్పష్టంగా ఉంది. నాగార్జున ఎన్ కన్వెక్షన్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ రెండు ఉన్నాయి. ఆ క్రమంలోనే హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు. హీరో నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు. 1.12 ఎకరాలు, బఫర్ జోన్‌లో 2 రెండు ఎకరాల భూమి ఉంది. మొత్తం 3.12 ఎకరాల భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చి వేయడంతో ఇప్పుడు అంతటా హర్షాతేరకాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ చర్యలను సామాన్యులు అభినందిస్తున్నారు. హైదరాబాద్ లో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.. హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవారుజామున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభించారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. చెరువును ఎవరూ ఆక్రమించకుండా... రెండు ఎకరాలను బఫర్ జోన్‌గా పెడతారు. కానీ.. నిర్వహాకులు ఆ ప్రాంతాన్ని కూడా ఆక్రమించి ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినట్టు తెలుస్తోంది. చెరువుగట్టుపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ... ఎన్ కన్వెన్షన్ ఏకంగా చెరువలోనే నిర్మించారు. ఈ కన్వెన్షన్ సెంటర్‌లోని డైనింగ్ హాల్ గోడ.. చెరువుకు ఆనుకునే ఉంటుంది. అంటే... చెరువుకు అడ్డుకట్టగా.. ఆ గోడ కట్టారని స్పష్టంగా తెలుస్తోంది. మొత్తంగా హైడ్రా హైదరాబాద్‌ను రక్షించే పనిలో పడింది. ఇలాంటి చర్యలను స్వాగతించాలి. నటుడు నాగార్జున కూడా స్వాగతించి ఉంటే ఆయన గౌనరవం పెరిగేది. కానీ కోర్టుకు వెళతానని ప్రకటించడం సిగ్గుచేటు. ఇలాంటి చర్యలను ఎవరు కూడా సమర్థించరని గుర్తించాలి.

# చెరువులోనే ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

**నిర్మాణానికి జిహెచ్ఎంసి అనుమతి లేదు**

**స్టే ఉన్నట్లు బుకాయిస్తున్నారు**

**ఇంతకాలం మేనేజ్ చేస్తూ వచ్చారు**

**క్రమబద్దీకరణ యత్నాలను అడ్డుకున్న అధికారులు**

**కూల్చివేతపై స్పందించిన హైడ్రా కమిషనర్**



**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):**
మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై హైడ్రా స్పందించింది. చట్ట ప్రకారమే ఎన్ కన్వెన్షన్‌లోని కట్టడాలను కూల్చివేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్‌పై ఎలాంటి స్టే లేదని.. హైకోర్టులో స్టే ఇచ్చినట్టుగా చెప్తుంది పూర్తిగా అవాస్తవమన్నారు. ఎఫ్టీఎల్‌లో కట్టడాలు ఉన్నందునే కూల్చి వేయడం జరిగిందన్నారు. చెరువుని పూర్తిగా కబ్జా చేసి నిర్మాణాలు చేశారని.. చట్ట ప్రకారమే హైడ్రా వ్యవహరించి కట్టడాలను కూల్చివేసిందని ఆయన వెల్లడించారు. కట్టడాలను క్రమబద్ధీ కరించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం ప్రయత్నించిందని.. ఎన్ కన్వెన్షన్ రిక్వెస్ట్‌ను అధికారులు గతంలోనే తిరస్కరించారని తెలిపారు. ఎన్ కన్వెన్షన్ పైన ఇప్పటికే లోకాయుక్తతో పాటు హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. ఎన్ కన్వెన్షన్‌లో పూర్తిగా అన్ని కట్టడాలను నేలమట్టం చేశామని.. ఎన్ కన్వెన్షన్ ప్రస్తుతం జీరోగా మారిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఇదెలా ఉండగా.. తమ్మిడికుంట చెరువు
ఖానామెట్ గ్రామం, మాదాపూర్‌లోని ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తొలగించారని హైడ్రా ఓ ప్రకటనలో పేర్కొంది. తొలగించిన అనేక నిర్మాణాలలో ఎన్- కన్వెన్షన్ కూడా ఒకటని తెలిపింది. 2014లో హెచ్ఎండీఏ తమ్మిడికుంట సరస్సు ఎఫ్టీఎల , బఫర్ జోన్‌లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్ విడుదలైంది. 2014లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్ధమైన పక్రియను అనుసరించాలని హైకోర్టు ఆదేశించింది. దీని ప్రకారం పిటిషనర్ ఎన్ కన్వెన్షన్ సమక్షంలో ఎఫ్టీఎల్ సర్వే నిర్వహించబడింది
ఎన్- కన్వెన్షన్ పై 2017 నుండి కేసు పెండింగ్‌లో ఉంది. ఏ కోర్టు నుండి ఎటువంటి స్టే ఉత్తర్వులు లేవని హైడ్రా తెలిపింది. ఎన్- కన్వెన్షన్ ఎఫ్టీఎల్,బఫర్ జోన్‌లలో నిర్మించిన అనధికారిక నిర్మాణాల ద్వారా సిస్టమ్స్ / ప్రాసెస్‌ను స్పష్టంగా తారుమారు చేస్తోందని..వాణిజ్య కార్యకలాపాలను కొనసాగిస్తోందని హైడ్రా పేర్కొంది. ఇప్పటివరకు జీహెచ్ఎంసీ ఎన్-కన్వెన్షన్‌కు ఎటువంటి భవన నిర్మాణ అనుమతిని ఇవ్వలేదని స్పష్టం చేసింది హైడ్రా. ఎన్ కన్వెన్షన్ బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ కింద అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నించింది, కానీ సంబంధిత అధికారులచే తిరస్కరించారని వెల్లడించింది. టాలీవుడ్ స్టార్ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత వివాదాస్పదం అవుతోంది. అది పట్టా భూమి అని, అందుకే నిర్మాణం చేపట్టినట్లు నాగార్జున చెబుతున్నారు. కోర్టులో స్టే ఉన్నా, హైడ్రా అధికారులు చట్టవిరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేశారని ఆయన ఆరోపించారు. అయితే అక్కడ భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించినట్లు హైడ్రా స్పష్టం చేసింది. కూల్చివేతపై కీలక ప్రకటన చేసింది. ఎఫ్టిల్ పరిధిలో ఒక ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటల భూమిని ఎన్ కన్వెన్షన్ ఓనర్ ఆక్రమించినట్లు హైడ్రా తెలిపింది. ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా స్పందించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. తమ్మిడికుంట చెరువు, ఎఫ్టిఎల్, బంఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాం. ఈ రోజు కూల్చిన నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు జరిపారు అని హైడ్రా స్పష్టం చేసింది. తుమ్మిడికుంట, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై 2014లోనే హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది. 2016లో హెచ్ఎండీఏ ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2014లో హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేశాక ఎన్ కన్వెన్షన్ హైకోర్టును ఆశ్రయించింది. నిబంధనలు ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధారించమని హైకోర్టు సూచించింది. ఎన్ కన్వెన్షన్ ప్రతినిధుల సమక్షంలోనే ఎఫ్‌టీఎల్ సర్వే చేసి నివేదిక అందించాం. మేమిచ్చిన నివేదికపై ఎన్ కన్వెన్షన్ ప్రతినిధులు మియాపూర్ అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించారని హైడ్రా పేర్కొంది. ప్రస్తుతం ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఎలాంటి స్టే ఇవ్వలేదు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ.. ఎన్ కన్వెన్షన్ వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒక ఎకరం 12 గుంటలు, బఫర్ జోన్‌లో 2 ఎకరాల 18 గుంటలను ఎన్ కన్వెన్షన్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఆక్రమణలను రెగ్యులర్ చేయించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ ప్రయత్నించింది.. కానీ అధికారులు తిరస్కరించారు. తమ్మిడికుంట చెరువు ఆక్రమణల వల్ల హైటెక్స్ పరిధిలోని నాలాలు మూసుకుపోయి వరద వస్తుంది. ఆక్రమణల వల్ల తమ్మిడికుంట చెరువు 50 నుంచి 60 శాతం వరకు కూచించుకుపోయిందని హైడ్రా వెల్లడించింది.

# అనంతపురం జిల్లాలో వరుస ఏటీఎం చోరీలు

## హర్యానా ముఠాను పట్టుకున్న పోలీసులు



అనంతపురం,ఆగస్ట్24: ఉమ్మడి అనంతపురం జిల్లాలో వరుసగా జరుగుతున్న ఏటీఎం చోరీల కేసును అనంతపురం జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ చోరీలలో పాల్గొన్న మోస్ట్ డేంజరస్ హర్యానా ముఠాలోని కొందరు కీలక నిందితుల్ని అనంతపురం పోలీసులు ఆ రాష్ట్రంలోనే అరెస్టు చేసి ఏపీకి తరలించారు. గత కొద్ది రోజులుగా అనంతపురం జిల్లాలో హైవే లకు పక్కనే ఉన్న ఏటీఎంలను ఈ హర్యానా ముఠా టా÷-గ్గ÷ట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. ఎటీఎం దొంగతనాలకు పాల్పడే నిందితులు ప్రధానంగా హర్యానా రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరు లారీలలో హైవేలపై తిరుగుతూ వారి పని నిమిత్తం వెళ్తూ ఉంటారు. లారీలో వెళ్తూ ఉన్నప్పుడు వీరు చోరీ చేయాల్సిన ఏరియాలో ఒక నిఘా ఏర్పాటు చేసుకుంటారు. మెగా ఏర్పాటు చేసుకున్న అనంతరం ఆ ముఠా సభ్యులు రాత్రి సమయాల్లో ఎక్కువ జనావాసం లేని టైంలో హైవే పక్కన లారీ ఆపి వారితో తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లు, రాడ్లు, గోడకు పెయింటింగ్ వేసే స్ప్రేలతో ఏటీఎంలోకి చొరబడతారు. సీసీ కెమెరాల్లో కనిపించకుండా ముందుగానే వారి వెంట తెచ్చుకున్న స్ప్రే తో సిసి కెమెరాలకు స్ప్రే చేస్తారు. అనంతరం వారి దగ్గర ఉన్న ఇనుప రాడ్లు గ్యాస్ కట్టర్లతో ఏటీఎంను పగలగొట్టి అందులో ఉన్న నగదును దోచుకెళ్తారు. ఇదంతా కూడా కేవలం 10 నిమిషాల్లోనే వారి పనిని ముగించుకొని తిరిగి వెళ్ళిపోతారు. హర్యానా దొంగల ముఠా ఎక్కువ ఎస్బిఐ ఏటీఎంలోనే టా÷-గ్గ÷ట్ గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఎస్బిఐ బ్యాంకుకు ఖాతాదారులు అధికంగా ఉండడం, లావాదేవీలు అదే స్థాయిలో నిర్వహిస్తూ ఉండడం వల్ల ఏటీఎం కేంద్రాలలోని మెషిన్లలో నగదు నిల్వ కూడా ఎక్కువ మొత్తంలో ఉంచుతారని, పెద్దగా సెక్యూరిటీ గార్డులు ఉండరని, ఎస్బిఐ ఏటిఎం కేంద్రాలను ఎంచుకుంటారు. ముఠా మొత్తం ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. పైగా స్నేహితులు కూడా, వీరిలో కొందరు పాత నేరస్తులు కూడా ఉన్నారు. రాబిన్, సద్దాం, టౌసిఫ్ లు చిత్తూరు జిల్లా గుడిపాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది జరిగిన ఏటీఎం కేంద్రం చోరీలో నిందితులు. అనంతపురం జిల్లాలో జరిగిన తరహానే అక్కడి ఏటీఎం సెంటర్లో దొంగతనం చేసి రూ. 25,98,400/- నగదు ఎత్తుకెళ్లారు. ర్యానా దొంగల ముఠా ఏటీఎంలో చోరీ చేసిన నగదును రికవరీ చేయడం ఎంతో కష్టమని పోలీసులు వెల్లడించారు. వీరు వారు అనుకున్న ఏటీఎం నుంచి నగదు చోరీ చేసి వీరి ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరు 5000 రూపాయలు తీసుకొని మిగతా డబ్బు అంతా కూడా ఇంకొకరికి ఇచ్చి వారి రాష్ట్రానికి పంపిస్తారు. వీరంతా మళ్లీ వారి రాష్ట్రంలోని వారి సొంత గ్రామాలకు వెళ్లిన తరువాత చోరీ చేసిన నగదును సమానంగా పంచుకుంటారు. ఎవరైనా కూడా పోలీసులు నిందితులను అరెస్టు చేయడానికి వెళితే ఆ ఊరంతా కూడా ఏకమై వారిని కాపాడుతుందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర పోలీసుల సహాయంతో ఎంతో కష్టం మీద ఏటీఎం చోరీల నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఇందులో దాదాపు 30 లక్షల పైగా నగదు చోరీ అయితే కేవలం రెండు లక్షల మాత్రమే పోలీసులు రికవరీ చూపించారు. రెండు లక్షల తో పాటు ఒక లారీ గ్యాస్ కట్టర్లు ఇనుప రాడ్లు స్ప్రే సిలిండర్, 2 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మిగిలిన ముఠా సభ్యులను కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

## మహిళా కండక్టర్ నిజాయితీ

సిద్దిపేట,ఆగస్ట్24: విధి నిర్వహణలో టీజీఎస్ఆర్టీసీ బస్ కండక్టర్ దేవమ్మ నిజాయతీ చాటారు. రాజమణి అనే ప్రయాణికురాలు మరిచిపోయిన నగలు, నగదును తిరిగి చేరవేశారు. దుబ్బాక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు దుబ్బాక బస్ స్టేషన్ నుంచి కామారెడ్డికి బయలుదేరింది. ఆ బస్సులో రాజమణి అనే ప్రయాణికురాలు మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ.3000 నగదు కలిగిన సంచితో కామారెడ్డి జిల్లా యాడారం గ్రామానికి వెళ్తేందుకు బస్సు ఎక్కారు. గ్రామానికి రాగానే ఆమె బస్సు దిగి వెళ్లిపోయింది. ఈ క్రమంలో నగలు, నగదు సంచిని మరిచిపోయింది. బస్సులో సంచి కనబడటంతో బీబీపేట స్టేజి వద్ద ఆ సంచిని గమనించిన కండక్టర్ దేవమ్మ.. దాన్ని తెరిచి చూశారు. అందులో బంగారు ఆభరణాలతో పాటు నగదును గుర్తించారు. కండక్టర్ దేవమ్మ నగలు, నగదు ఉన్న సంచిని దుబ్బాక డిపో మేనేజర్ సుఖేందర్‌కు అప్పగించారు. ప్రయాణికురాలి వివరాలను వాకాబు చేసి నగలు, నగదు ఉన్న సంచిని బాధితురాలు రాజమణికి ఆర్టీసీ అధికారులు అందజేశారు. సుమారు రెండున్నర లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను, నగదును అందజేసినందుకు దేవమ్మ , డ్రైవర్లను ఆర్టీసీ అధికారులు అభినందించారు.

## రాత్రికిరాత్రే ధనవంతుడి కావాలన్న కోరిక

### అప్పులు చేసి మార్కెట్లో నష్టపోయిన యువకుడు

### సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య

**మంచిర్యాల,ఆగస్ట్24(అక్షరం న్యూస్):**
జీవితంలో ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆశించి మోసపోయాడో యువకుడు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ఓ యువకుడి విషయంలో సరిగ్గా ఇదే జరిగింది. తన కుటుంబాన్ని ఉన్నత స్థితిలో చూడాలనుకున్న అతని ఆశలు అడియాశలయ్యాయి. చివరికి.. కన్నవారికి, భార్యాబిడ్డకు దూరమై పుట్టెడు శోకాన్ని మిగిల్చాడు. ఆత్మహత్యకు పాల్పడే ముందు అతను తీసుకున్న సెల్ఫీ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో తప్పటడుగులు వేసే ఎంతో మందికి ఈ వీడియో ఓ గుణపాఠం. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుణక్క నగర్‌లో నివాసం ఉంటున్న శ్రీకాంత్ (29)కి భార్య, కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు. తన కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలని కలలుగన్నాడు. అందులో భాగంగా.. మూడేళ్ల నుంచి స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. మొదట్లో బాగానే లాభాలు ఆర్జించాడు. స్టాక్ మార్కెట్‌లో పట్టు సాధించానని ఫీలయ్యాడు. తండ్రి వద్ద రూ.2లక్షలు, స్నేహితుడి సోదరుడి వద్ద రూ.2లక్షలు.. ఇలా తెలిసిన వారి వద్ద రూ.లక్షల్లో అప్పులు చేశాడు. ఇవి కాక.. రుణయాప్‌ల ద్వారా మరికొంత లోన్ తీసుకుని స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టాడు. ఆ డబ్బంతా పోయింది. అప్పుల వాళ్ల తాకిడి, లోన్ యాప్ నిర్వాహకుల బెదిరింపులు ఎక్కువయ్యాయి. పరువుగా బతికే కుటంబం.. అప్పులోళ్లు ఇంటికొచ్చి అడిగితే ఏమైనా ఉందా?. తల్లిదండ్రులకు, భార్య బిడ్డకు ముఖం చూపించగలనా? ఇలా తనలో తానే ఎంతో మథనపడ్డాడు. నీపై కేసు వేస్తా, ఇంటి కొచ్చి గొడవచేస్తాం అని లోన్‌యాప్ నిర్వాహకులు మెడపై కత్తిపెట్టినంత పనిచేశారు. దీంతో పరువుపోతుందని భయపడిన శ్రీకాంత్ ఆత్మహత్యే శరణ్యమని భావించాడు. ఆర్థికంగా ఎదగాలని ఆశపడిన తాను జీవితంలో ఓడిపోయానని, కుటుంబ పరువు తీయడం ఇష్టంలేక చనిపోతున్నానని సెల్ఫీ వీడియో తీసుకుని ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. డబ్బు
సంపాదించాలనే ఆశతో తాను స్టాక్ మార్కెట్‌లో ఎలా నష్టపోయింది, ఎవవెవరి దగ్గర ఎంత డబ్బులు తీసుకున్నది వీడియోలో వివరించాడు. మీ అప్పు తీర్చే దారిలేక చనిపోతున్నా.. నన్ను క్షమించండి. మా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టొద్దంటూ వేడుకున్న తీరు.. వీడియో చూసిన వారిని కంటతడి పెట్టించింది. శ్రీకాంత్ భార్య ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

## జువైనల్ హోమ్ బాలికపై అత్యాచారం

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

తిరుపతి,ఆగస్ట్24: ఇటీవలే కోల్‌కోతాలో జరిగిన అత్యాచార, హత్య సంఘటన మరువకముందే ఏపీలో మరో దారుణం చోటు చేసుకుంది.. తిరుపతిలోని ఓ జువైనల్ హోంలో 14ఏళ్ళ బాలికపై అత్యాచార ఘటన కలకలం రేపింది. తిరుపతి పరిసర ప్రాంతంలోని జువైనల్ హోమ్ నందు ఓ బాలిక ఉంటోంది. అయితే ఈ బాలిక స్థానికంగా ఉన్న నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. కాగా ఈ మధ్యకాలంలో రిషి అనే ఓ యువకుడు బాలిక రాకపోకలను గమనిస్తూ ఆమెపై కన్నేశాడు. ఈ క్రమంలో బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెపై దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. అలాగే ఈ విషయం గురించి ఎవరికైనా చెబితే తనని హత్య చేస్తానని బెదిరించాడు. దీంతో బాలిక కిక్కురుమనకుండా ఉండిపోయింది. కానీ బాలిక ప్రవర్తనలో మార్పు గమనించిన కొందరు తోటి విద్యార్థులు ఏమైందని బాలికను అడగ్గా అసలు నిజం చెప్పింది. దీంతో విద్యార్థులు జువైనల్ సూపర్నెంట్ నయోమికి తెలియ జేశారు. అయితే నయోమి ఈ విషయం బయటికిపొక్కితే ఉద్యోగానికి ముప్పు వస్తుందని భావించి పై అధికారులకి తెలియకుండా దాచే ప్రయత్నం చేసింది. కానీ జువైనల్ హోమ్ లో వైద్య చికిత్సలు నిర్వహించే డాక్టర్ ద్వారా ఈ విషయం బయటికి తెలియడంతో అధికారులు నయోమి పై మండిపడ్డారు. అలాగే మైనర్ బాలికపై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన యువకుడిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి కటకటాల్లోకి నెట్టాలని ఆదేశాలు జారీ చేసారు.

## సంస్కారం కావాలంటే గాంధీభవన్‌కు రండి

### కాంగ్రెస్ మహిళా ఫైనాన్స్ చైర్‌పర్సన్ శోభారాణి



**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ మహిళా ఫైనాన్స్ చైర్‌పర్సన్ శోభారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో సంస్కారం లేని కుటుంబం కేసీఆర్ కుటుంబమని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంస్కార హీనుడంటూ వ్యాఖ్యలు చేశారు. సంస్కారం కావాలంటే గాంధీ భవన్ కొస్తే తాము నేర్పిస్తామన్నారు. పదేండ్లలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తే ఓర్చుకోలేకపోతున్నారని.. అందుకే మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడారని.. దాని పర్యవసానమే ఈరోజు మహిళా కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారన్నారు. మహిళలకు గౌవరవం దక్కాలంటే అది కాంగ్రెస్‌లోనే దక్కుతుందని తెలిపారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్న వదులుకున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని శోభారాణి పేర్కొన్నారు.

## త్వరలోనే అందుబాటులోకి చర్లపల్లి స్టేషన్

### కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్24(అక్షరం న్యూస్):**
చర్లపల్లి రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభిస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ రన్విత్ సింగ్ బిట్టు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.700కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నిర్మాణ పనులు 2026 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యమని చెప్పారు. ఇప్పటి వరకు 27శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. చర్లపల్లి స్టేషన్ పనులు పూర్తయ్యాయని.. త్వరలోనే స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ పరిధిలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. నీటి సదుపాయం కల్పించేందుకు పెద్ద ఎత్తున ట్యాంకులను సైతం సిద్ధం చేస్తున్నామన్నారు. కొత్త ఎ÷-లాట్ ఫామ్స్, లిఫ్టులు, వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ స్థలాలను సైతం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషన్?లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను రూ.5వేలకోట్లతో అభివృద్ధి చేయాలని సూచించారన్న ఆయన.. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ని సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరో వైపు రైళ్లలో జనరల్ బోగీలను సైతం పెంచనున్నట్లు తెలిపారు. దశల వారీగా జనరల్ బోగీలు పెంచి.. ప్రయాణిలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు పక్రియ నిలిపేయాలి

అమరావతి,ఆగస్ట్24: రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు పక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని గత వైసిపి ప్రభుత్వం నిర్ణయించింది. అప్పుడు అదానీ, షిరిడి సాయి తదితర కంపెనీలకు కాంట్రాక్టులను కట్టబెట్టింది. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకున్నది. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లను వ్యతిరేకించింది. హైకోర్టులో పిటీషన్లు వేశారు. నేడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒప్పందాలను రద్దు చేయకపోగా స్మార్ట్ మీటర్ల పక్రియను కొనసాగిస్తున్నది. విజయవాడతో సహా పలు ప్రాంతాల్లో అదానీ సంస్థకు చెందిన మీటర్లను తెచ్చి విద్యుత్ కార్యాలయాల్లో భద్రపరుస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు, ప్రభుత్వ కార్యాలయాలలోను మీటర్లు బిగిస్తున్నారు .తదుపరి నివాస గృహాలకు మీటర్లు బిగించే పక్రియకు సిద్ధమవుతున్నారు. మొదటి దశలో వ్యవసాయం పంపు సెట్లకు మీటర్ల పేరుతో క్రమంగా ఉచిత విద్యుత్తుకు ఎసరుపెట్టే ప్రమాదం ఉంది. నివాస గృహాలకు మీటర్లతో ప్రీపెయిడ్ పద్ధతి, విద్యుత్ వాడే సమయాన్నిబట్టి అదనపు చార్జీలు, మీటర్ల ఖర్చును వినియోగదారులపై వేయటం తదితర రూపాల్లో భారం పడుతుంది. వేలాదికోట్ల రూపాయల ప్రజాధనం మీటర్ల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మాట తప్పి కేంద్ర ప్రభుత్వాదేశాలకు లొంగిపోయింది. గతంలో వ్యతిరేకించిన మీటర్లనే కొనసాగించడం వాగ్దాన భంగమే అవుతుంది. బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనాలు కల్పించే ఉద్దేశంతోనే కేంద్రం ఈ స్మార్ట్ మీటర్లను రుద్దుతోంది. వ్యవసాయ పంపు సెట్లకు, నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఆదాని, షిర్డీ సాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, బిగించిన మీటర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది అని వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# రోగులకు అందించే వైద్య సేవల నాణ్యతను పెంపొందించాలి



జ్యోతి నగర్ ఆగస్టు 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

**వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు**

**355 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం వచ్చే**

**జూలై నాటికి పూర్తి చేయాలి**

**రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో**

**స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్**

రామగుండం జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి పాల్గొన్నారురామగుండం వైద్య కళాశాల ఏర్పాటు, జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రస్తుత ఆసుపత్రికి ఉన్న అవసరాలు మొదలగు అంశాలను జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందూ సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న లిరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్లి మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో రోగులకు అందించే నాణ్యమైన వైద్యంతో పాటు వారితో సిబ్బంది ప్రవర్తన తీరు కూడా ముఖ్యమని అన్నారు. పారిశుధ్య అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, దానికి అనుగుణంగా ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం జనరల్ ఆసుపత్రి సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ రీనోవేషన్ , లేబర్ రూమ్ విస్తరణ, పేమెంట్ రూం ల విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ప్రజాప్రతినిధులు సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, లాజిస్టిక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత మెరుగ్గా అందే దిశగా వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ చాలా వరకు మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పారిశుధ్య కాంట్రాక్టర్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మేర పారిశుధ్య కార్మికులతో ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యంలో గణనీయమైన మార్పు రాని పక్షంలో అవసరమైతే కాంట్రాక్టర్ ను కూడా రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రికి వచ్చే రోగులతో కిందిస్థాయి సిబ్బంది ప్రవర్తించే తీరును నిరంతరం పర్యవేక్షించాలని, రోగులతో, వారి సహాయకులతో సిబ్బంది ఓపికతో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల పనితీరును ప్రతి వారం రివ్యూ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ లకు ప్రత్యేక విధులను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రామగుండం మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి నిర్మాణ భవనం సకాలంలో పూర్తి చేయాలని, వచ్చే జులై నాటికి ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ దయాల్ సింగ్ ప్రజా ప్రతినిధులు వైద్యాధికారులు పాల్గొన్నారు.



## మంచి ఉత్తీర్ణత సాధించు విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తాం

### - పాఠశాలలో మౌలిక వసతులకు నిధులు... శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఆగస్టు 24.**



పదవ తరగతిలో పదికి పది ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందజేస్తామని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని మాదాపురం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంక బద్రినారాయణ సతీమణి జ్ఞాపకార్థంగా దూర బారాల నుండి నడిచి వస్తున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులకు 10 సైకిళ్ళను శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు బహూకరించారు.ఈ కార్యక్రమం అనంతరం స్కూల్ విద్యార్థుల విద్యార్థులు వారు స్కూల్లో టాయిలెట్స్ లేక వారు పడుతున్నటువంటి ఇబ్బందిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఒక నెల రోజులలో ఈ యొక్క మాదాపురం జడ్పీఎస్ స్కూల్ కి టాయిలెట్స్ కట్టించి వాటిపైన స్లాప్ వేపించి దాన్ని త్వరత గతిలో పూర్తిచేసి వారికి అందిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు

అలాగే ఈ సంవత్సరం చదువుకునే పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు పదికి పది శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నా భారీగా నగదు బహుమతిని అందిస్తానని అదే విధంగా కలెక్టర్ గారి చేతుల మీదుగా వారికే సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తానని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు నడిచి వస్తున్నటువంటి బాధను చూడలేక వారి యొక్క భార్య జ్ఞాపకార్థంగా ఈ యొక్క పేద విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా బహుకరించిన స్కూల్ హెడ్మాస్టర్ సంకబద్రి నారాయణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు చేసే ప్రతి వారికి నా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.స్కూల్ విద్యార్థుల విషయంలో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల బృందం పర్యవేక్షిస్తూ విద్యార్థులను క్రమశిక్షణ పదంలో నడిపిస్తూ ఉండాలని అలాగే స్కూల్లో ఎలాంటి సమస్యలున్న వెంటనే నా దృష్టికి తీసుకురావాలని ఆ స్కూల్ హెడ్మాస్టర్ గారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ సీనియర్ నాయకులు మద్ది వెంకట్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి లో చేరిన జిడికె 2ఏ ఉద్యోగులు, కార్మికులు.

**కందువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన నాయకులు మద్ది ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం**


**జ్యోతి నగర్ ఆగస్టు 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే 2ఏ. ఇంక్లయిన్ కు చెందిన ఉద్యోగులు, కార్మికులు ఏఐటియుసి లో చేరారు. వీరికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మద్ది ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కందువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సింగరేణి లో కార్మికుల హక్కులు సాదించిన చరిత్ర సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కె దక్కుతుందని వారు పేర్కొన్నారు. కార్మికుల కు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు, సమ్మెలు చేసి చట్ట బద్ధంగా అనేక ఒప్పందాలు చేసుకొని అమలు చేసుకోవడం జరుగుతుందని, నిరంతరం కార్మికుల శ్రేయస్సు కోసం, సంస్థ రక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి పిట్ కార్యదర్శి నాగేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రామర్లు, జేఎంఇటి లు, ట్రేడ్స్ మెన్ లు రమేష్, ప్రభాకర్, ప్రవీణ్, రాజేందర్, వెంకటేష్, మధుకర్, అంజయ్య, శ్రీకాంత్, ప్రవీణ్, మధు తో పాటు తదితరులు ఏఐటియుసి లో చేరిన వారిలో ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న స్నేహితుడికి బాల్య మిత్రుల భరోసా....

### పెరాలసిస్ తో భాధపడుతున్న మిత్రుడికి కు ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు...



**జ్యోతి నగర్ ఆగస్టు 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

కష్టాల్లో ఉన్న స్నేహితుడికి బాల్య మిత్రులు భరోసా కల్పించారు. రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ (1986- 87) సంవత్సరానికి చెందిన 10వ తరగతి స్నేహితులు పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న తమ తోటి మిత్రుడు మొత్కూరి నాగెందర్ (సొన్నాయిల) కి వైద్య సహాయ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు..ఒక్క తల్లి కడుపులో పుట్టకపోయినా, ఒకే తరగతి గదిలో కలిసి కూర్చొని చదువుకున్న బాల్య మిత్రులంతా కలిసి వాళ్లలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో ముందుంటున్నారు.....ఆస్ట్రేలియా నుండి వచ్చిన రాజబాబు, 10వేల రూపాయలు, ఒక క్వింటల్ బియ్యం, కందుల పోషం 2వేల రూపాయలు, డి.శ్రీనివాస్ 25 కిలోల బియ్యంను లింగాపూర్ లోని తన స్నేహితుడి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టాల్లో ఉన్న సమయంలో ఆదుకునే మిత్రులు అండగా ఉండడం ఎంతో భరోసాను కల్పిస్తుందని అన్నారు.అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న తన స్నేహితుడికి ధైర్యాన్ని కల్పించారు. ప్రతి ఒక్కరు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుని సహాయం చేయాలని వారు పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో తూళ్ల రాజనర్సయ్య,కత్తెరమల్ల రమేష్,కందుల సత్యనారాయణ,రాపోలు రవిందర్ రావ్,సాదుల రమేష్,పానిగంటి సత్యనారాయణ,హాఫీజ్, అర్శనపల్లి రాజయ్య,ఐతె సత్యనారాయణ, అబ్దుల్ తఖీ,భూమేష్,సారయ్య,ఉప్పుల్ రావ్,వెంకటేష్,శ్రీరాములు,గట్టయ్య పాల్గొన్నారు...

## డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ కీ ప్రతిష్టాత్మక "జానపద సామ్రాట్ పురస్కారం" అవార్డు

**సూర్యాపేట/నేరేడుచర్ల/ఆగస్ట్24 (అక్షరంన్యూస్):-**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్, తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రపంచ జానపద దినోత్సవాన్ని (22-08-2024) పురస్కరించుకొని విశాఖపట్నం, గురజాడ కళాక్షేత్రం వేదికగా ఉత్తరాంధ్ర జానపద జాతర 2024 ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి తెలంగాణ రాష్ట్రం తరఫున సతీష్ మహిళా డప్పు బృందం విన్యాసం మరియు ఒగ్గు డోల్ విన్యాసాల ప్రత్యేక ప్రదర్శనలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత ప్రఖ్యాత చలనచిత్ర నటులు హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం నిర్వహించిన పురస్కార ప్రధానోత్సవములో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన యువ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ డప్పు కళకు అందిస్తున్న సేవలకు గాను "జానపద సామ్రాట్" గౌరవ పురస్కారాన్ని రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి. రమణమూర్తి చేతుల మీదుగా అందజేసి గౌరవంగా సత్కరించారు. ఈ యొక్క అవార్డు రావడానికి కృషి చేసిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,, మామిడి హరికృష్ణ కి %డ% అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సతీష్ మహిళా డప్పు కళా బృందం సభ్యులు అపర్ణ, గంగ, రమణ, సంధ్య, మార్తా, జ్యోతి,అనిత,వీరబాబు, శోభన్ , కల్పనా, స్వరూప, నాగమణి, రేణుక, రాణి,రజిత, ధనమ్మ,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు....

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో సూపర్ కిడ్ ఉపాసనకు అభినందన సత్కారం




**సూర్యాపేట/నేరేడుచర్ల ఆగస్ట్24 (అక్షరంన్యూస్):-**

రెండున్నర సంవత్సరాల వయస్సులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, అంతర్జాతీయ సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ గిన్నిస్ బుక్ రికార్డు పరిశీలనలో ఉన్న శ్రీరంగం ఉపాసనకు అభినందన సభ స్థానిక నేరేడుచర్ల ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేశారు విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో చిన్నారి ఉపాసన ప్రజ్ఞ ప్రదర్శనలు అబ్బురపరిచాయి విద్యార్థుల చప్పట్లు కేరింతల మధ్య ఉపాసన ఎంతో ఉల్లాసంగా ప్రజ్ఞ పాటవాలు ప్రదర్శించింది లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడైన గుండా రామ్మూర్తి గారి మనవరాలైన ఉపాసన అతి చిన్న ప్రాయంలో విశిష్ట ప్రతిభ కలిగి ఎన్నో రకాల జంతువుల బొమ్మలు, పూల బొమ్మలు, స్వాతంత్ర సమరయోధుల దేశ నాయకుల ఫోటోలను అవలీలగా గుర్తించి అనేక రకాల పజిల్స్ పూర్తి చేస్తూ అనేక రికార్డులు సాధిస్తున్న సందర్భంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు అభినందన సభ ఏర్పాటు చేయనైనది ప్రధానోపాధ్యాయులు మరియు లయన్స్ క్లబ్ డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు సభకు అధ్యక్ష వహించి మాట్లాడారు సూపర్ కిడ్ చిన్నారి శ్రీరంగం ఉపాసన నేడు పాఠశాల విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఇచ్చిన ప్రజ్ఞ ప్రదర్శన ఆద్యంతం ఆశ్చర్యాలకు గురిచేసిందని అమోఘ జ్ఞాపకశక్తి తెలివితేటలు విద్యార్థులను అబ్బురపరిచాయని ముందు ముందు ఇంకా ఎన్నో అవార్డులు పొంది నేరేడుచర్ల పరిసర ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకు రాగలదని ఆశీస్సులు అందిస్తూఅభినందించారు తల్లిదండ్రులకు వారి మాతామహులకు శుభాకాంక్షలు తెలిపారు క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ ఇటువంటి చక్కని కార్యక్రమాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చిందని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని చిన్నారి తల్లిదండ్రులు శివ ప్రసాద్ అనూష తాత గుండా రామ్మూర్తి దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి కోశాధికారి ఎస్కే యూసుఫ్ మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్ రంగారెడ్డి ఉపాధ్యాయులు పి వీరబాబు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు అన్నపూర్ణ నరసింహ రావు మాధవి నాగమణి అష్రఫ్ ఎన్.వి భానుమతి జానయ్య వెంకటరెడ్డి బికోజి యాదగిరి రామమూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## కేరళ మోడల్ స్కూల్ లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు...!

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 24 (అక్షరం న్యూస్):**




వేములవాడ పట్టణంలోని సాయి నగర్ ఉప్పగడ్డ వీధిలోగల కేరళ మోడల్ స్కూల్నో కృష్ణాష్టమి పురస్కరించుకొని శనివారం రోజున ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు పలువురు విద్యార్థులు శ్రీకృష్ణ గోపిక వేషధారణలతో చేసిన పలు నృత్యాలు పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ప్రతి ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే పాఠశాల కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సతీ మనోజ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా అందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.



**జడ్జి దుర్గం గణేష్.మెడ్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.**

**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 24, అక్షరం న్యూస్.**

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో కరీంనగర్ ఫార్చ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్ చే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను జడ్జి గణేష్ ప్రారంభించారు. స్థానిక పార్చ్యూన్ మెడ్ కేర్ వైద్యులు అబ్దుల్ రహమాన్, సింధూరాజ్, సతీష్ రెడ్డి లు న్యాయవాదులకు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు సుమారు 150 మందికి బి.పి., షుగర్, ఇసీజీ, 2డి ఏకో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆహారం విషయంలో అలవాట్లు శ్రద్ధ వహించాలని, వయసు మీరిన వారికి మితాహారం శ్రేయస్కరం అని అన్నారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజిపి ఆవుల లక్ష్మీరాజం, హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ గజవెల్లి గణేష్, న్యాయవాదులు, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, బోయినీ భూమయ్య, నేరెళ్ళ శంకరయ్య, సామల రాజేంద్రప్రసాద్ లతో పాటు మెడ్ కేర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఆగస్టు 24 (అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగళ్లపల్లి గ్రామంలో అక్రమంగా బొలోరా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్న గ్రామస్తులు చాకచక్యంగా పట్టుకున్న యువకులు పోలీసులకు సమాచారం అందించగా పట్టుకున్న రేషన్ బియ్యం పోలీస్ స్టేషన్కు తరలిస్తుండగా పోలీసుల కల్లుగప్పి వాహనంతో సహా పరారు వాహనం కోసం గాలిస్తున్న పోలీసుల పట్టుకున్న రేషన్ బియ్యం అదే గ్రామానికి చెందిన రాగి ఉపేంద్ర చారి విగా గుర్తింపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కుశ కుమార్ అన్నారు ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్ట్ 24 అక్షరం న్యూస్:**మండలంలోని పెగడపల్లి గ్రామంలోని సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముందస్తుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు అలరించారు. చిన్నారులు ఉట్టికొట్టే దృశ్యం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రాధ గోపికమ్మల, వివిధ సాంస్కృతిక వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న భక్తుల మనోభావాలను కాపాడండి....!

### వి హెచ్ పి నేతలు.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 24 (అక్షరం న్యూస్):**

దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ లో శుక్రవారం రోజున స్వామివారికి నివేదించే ప్రసాదం తయారీలో జరిగిన అలసత్వం మరియు సిబ్బంది ఒక్క నిర్లక్ష్య ధోరణి పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తూ విచారం వ్యక్తం చేయడం జరిగింది. సదరు అధికారులపై నైవేద్య నివేదన అందజేసే అర్చకుల అలసత్వం పై కఠిన చర్యలు తీసుకొని భక్తుల మనోభావాలు కాపాడాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా ఆలయ పవిత్రతను ప్రతిష్టకు భంగం కలగకుండా, భక్తుల మనోభావాలను కాపాడే విధంగా అధికారులు నడుచుకోవాలని హెచ్చరిస్తూ సామాన్య భక్తుల మనోభావాలను గౌరవించాలని తెలియజేస్తు ఆలయ అదనపు కార్యనిర్వాహన అధికారుల అయినా బ్రహ్మంగారి శ్రీనివాస్ మరియు జీ.శ్రావణ్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు ,నాగుల రాములు గౌడ్, గౌరిశెట్టి శ్రీనివాస్, సొంటి నవీన్, తోట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో విజయవంతంగా 24 గంటల్లో 17 ఆపరేషన్లు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 24 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి లో గత 24 గంటల్లో రికార్డు స్థాయిలో 17 వివిధ రకాల ఆపరేషన్లు చేశారు..ఇందులో 6 డెలివరీలు, ఒక గర్భసంచి లో గడ్డ, 3 సాధారణ శస్త్ర చికిత్స లు, 2 కంటి ఆపరేషన్లు మరియు 5 ఆర్థో ఆపరేషన్లు చేశారు..ఇందులో సూపెరిండెంట్, సీనియర్ సర్జన్ డా. పెంచలయ్య, గైనకాలజిస్ట్ డా.సంధ్య, డా.రత్నమాల, ఆర్థో డా.అనిల్, మత్తు వైద్య నిపుణులు డా.రాజశ్రీ, డా.తిరుపతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వంద పడకల ఆసుపత్రిలో ప్రస్తుతం అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నట్టు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సహకారంతో మరిన్ని సేవలు ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, దీన్ని సామాన్య ప్రజలు వినియోగించుకోవాలని డి సి హెచ్ ఎస్, సూపరిండెంట్ డా. పెంచలయ్య ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి...

### మండల వెంకన్న అఖిలభారత రైతుకుల సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 24/అక్షరం న్యూస్...**

రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని,అధికారములోకి వచ్చి గద్దె ఎక్కిన తర్వాత ఓడ దాటే దాకా ఓడ మల్లయ్య ఓడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అన్నట్టు వ్యవహరిస్తున్నారని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సక్రు లు అన్నారు. మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రంలో రుణమాఫీ లబ్ధిదారులతో అఖిల భారత రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సదస్సుకు ఏఐకేఎంఎస్ నాయకులు తోకల వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించగా సమావేశంలో మండల వెంకన్న, జి. సక్రు లు ప్రసంగిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం గత డిసెంబర్ 9న ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి,ఎనిమిది నెలల నుండి ఊరించి,ఇప్పుడు మూడు విడతలుగా మాఫీ చేస్తున్నట్టుగా ప్రకటించి రైతులను వంచించారని,కేవలం 40 శాతం మందికి మాఫీ చేసి మిగతా రైతులను నిలువునా ముంచారని అన్నారు.రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీల లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీకి 49,500 కోట్ల రూపాయలు అంచనా వేయగా దాన్ని 31 వేల కోట్లకు కుదించారన్నారు. చివరికి 17,869.26 కోట్లు మాత్రమే రద్దు చేశారని,ఈ విధానం రైతులను పక్కాగా మోసపోచడం తప్ప మరొకటి కాదని అన్నారు.రైతు భరోసా, రైతు కూలీ భరోసా, దాన్యం పంటల బోనస్, నీటి మూటలుగానే మిగిలాయన్నారు.ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ ఈరోజు అనేక నియమ నిబంధనలను ముందుకు తెచ్చి రైతాంగాన్ని నరకయాతనకు గురి చేస్తున్నారన్నారు.బ్యాంకుల చుట్టూ రైతులను తిప్పుకుంటున్నారని, రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ప్రధానంగా మంచిర్యాల జిల్లాలో ఒక రైతు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారని అన్నారు.ఇలా రైతులు పంట రుణాలు మాఫీ కోసం రోడ్లెక్కారు. కాంగ్రెస్ మోసకారి విధానాన్ని నిరసిస్తున్నారన్నారు. దీనికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మినహాయింపు కాదు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాఫీ చేసిన లోన్ అకౌంట్ లు 56,969. రుణమాఫీ అయ్యింది 400.60 కోట్లు మాత్రమే రద్దు అయ్యాయి. మిగతావి రకరకాల కారణాలతో రద్దుకు నోచుకోని పరిస్థితి ఉన్నదని తెలిపారు.రైతుల నుండి నిరసన వ్యక్తం అవుతుంటే నాలుగో విడత రద్దుకు పూనుకుంటామని రైతాంగ నిరసన నుండి బయటపడటం కోసం తప్పుడు ప్రకటనలు చేస్తున్నారన్నారు.తమ ప్రభుత్వం మనుగడ కాపాడుకునేందుకు ఇలాంటి తప్పుడు ప్రకటనలు గుప్పిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితులలో రైతాంగానికి అఖిలభారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) అండగా నిలుస్తుందని,ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తుందని అన్నారు.ఏలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని,నూతనంగా రైతులందరికీ పంటలు రుణాలు అందించాలని,రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి 15000 అందించాలని డిమాండ్ చేశారు.కౌలు రైతులకు రుణమాఫీని, రైతు భరోసా అందించాలని,ధాన్యానికి 500 బోనస్ చెల్లించాలన్నారు. రైతు కూలీలకు సంవత్సరానికి 12000 చెల్లించాలని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రుక్మారావు, తోకల వెంకన్న,జి. మాధవరావు,మాన్య,మనోహర్, వి.సక్రు, సర్వయ్య,మంగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# నిరుద్యోగులకు సువర్ణ అవకాశం నేడు మెగాజాబ్ మేళా...!

### ప్రైవేటు కొలువుల జాతర.నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు.

### డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ రాజన్న సిరిసిల్ల ఆద్వర్యంలో నిర్వహణ.

### యువత సద్వినియోగం చేసుకోవాలి.దప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 24 (అక్షరం న్యూస్):**

ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తూ కొలువుల ప్రక్రియ కొనసాగిస్తున్న రాష్ట్ర సర్కార్ యువతకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగావకాశాలు అందించే కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టనున్నది. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ రాజన్న సిరిసిల్ల ఆద్వర్యంలో 50 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉదయం 10 గంటలకు మొదలు..ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ జాబ్ మేళాలు చేపడుతున్నది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనల మేరకు రాజన్న సిరిసిల్ల ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ లో ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నారు.50 కంపెనీలు.. 5000 ఉద్యోగాలు..!.. ఈ జాబ్ మేళాలో 50 కంపెనీలు.. 5000 ఉద్యోగాలు ఆయా సంస్థలు ఆఫర్ చేస్తున్నాయి. ప్రముఖ ఇన్ఫోసిస్, విప్రోలాంటి సాఫ్ట్వేర్ కంపెనీల అనుబంధ సంస్థలు, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ, కన్స్ ట్రక్షన్, రియల్ ఎస్టేట్, సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్, మార్కెటింగ్, ఆటో మొబైల్స్, సేల్స్, మేనేజ్ మెంట్, సెక్యూరిటీ, ఎంఎన్ సీ లకు చెందిన దాదాపు 50 కంపెనీలు, కరీంనగర్, సిరిసిల్ల ఇతర ప్రాంతాలకు చెందిన పాల్గొంటున్నాయి. ఇందులో అపోలో ఫార్మసీ, శుభ గృహ, అనుభ సాఫ్ట్, వరుణ్ మోటార్స్, రానే బ్రేక్ లైనర్స్ మ్యానుఫ్యాక్చర్ కంపెనీ, ఐటీసి ఫుడ్స్ తదితర సంస్థలు మేళాకు హాజరు కానున్నాయి. ఇవీ అర్హతలు.. పదో తరగతి నుంచి పీజీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన అభ్యర్థులు మేళాలో పాల్గొనవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉండడమే కాకుండా ఉన్నత స్థానాలకు ఎదిగే ఛాన్స్ ఉంటుంది. అర్హత.. చదువు, అనుభవం బట్టి అభ్యర్థులకు నెలకు రూపాయలు 12 వేల నుండి 40 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని పలు సంస్థల బాధ్యులు తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ లు 99633 57250, 98853 46768.

**యువత సద్వినియోగం చేసుకోవాలి..ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు వేములవాడలో నిర్వహించనున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆయా శాఖల్లో ఖాళీల భర్తికీ నోటిఫికేషన్లు జారీ చేస్తూ కొలువు భర్తీ ప్రక్రియను కొనసాగిస్తుంది. అలాగే ప్రైవేటు సంస్థల్లో యువతకు అవకాశాలు అందించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తు న్నాము. ఏదైనా కొలువు సాధించి, తమ లక్ష్యాన్ని చేరుకోవాలి.

యువతకు మంచి అవకాశం -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. ఈ రోజున మెగా జాబ్ మేళా యువతకు మంచి అవకాశం. దీనిని సద్వినియోగం చేసుకోవాలి. ఈ పని అనుభవం, పోటీ పరిస్థితులు అంచనా వేస్తూ ముందుకు వెళ్లాలి. మార్పులకు అనుగుణంగా అప్డేట్ అవుతూ కెరీర్ కొనసాగించాలి.

# కబ్జాకోరు రవీందర్రావు ఖబర్దార్.




**స్థాయికి తగ్గట్టుగా మాట్లాడాలి.**
**దిగజారి వ్యవహరిస్తే బుద్ధి చెప్పక తప్పదు.**
**ముఖ్యమంత్రికి బే షరతుగా క్షమాపణ చెప్పాలి.**
**విలువ లేని వారితో మాట్లాడించడం కాదు.**
**బహిరంగ చర్చకు సిద్ధమా...?**
**కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య.**

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఆగస్టు 24.**

భూ కబ్జాకోరు రవీందర్రావు ఖబర్దార్, స్థాయికి తగ్గట్లుగా మాట్లాడకుండా, దిగజారి మాట్లాడితే ఉపేక్షించేది లేదని, తగిన బుద్ధి చెప్పక తప్పదని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ విలువలు లేని వ్యక్తి స్థాయికి తగ్గట్లుగా మాట్లాడకుండా రాష్ట్ర ముఖ్యం పట్ల అసభ్య పదజాలంతో మాట్లాడడం సరి కాదని, ఆ విధంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. తక్షణమే తాను ముఖ్యమంత్రి పట్ల అనుచితముగా మాట్లాడిన మాటలు ఉపసంహరించుకొని, బే షరతుగా బహిరంగంగా ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన భారాస వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అధోగతి పాలు పట్టించి, అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. ప్రస్తుత అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా క్రియాశీలకముగా వివరించవలసిన నాయకుడు తాను చేసిన తప్పులకు సమాధానము చెప్పలేక ఫామ్ హౌస్ లో దాక్కున్నారని అన్నారు. అలాంటి పార్టీకి శాసనమండలు సభ్యులుగా వివరిస్తున్న తక్కెళ్ళపల్లి రవీందర్ రావు తన స్థాయిని మరిచి ఆ పార్టీ అగ్ర నాయకుల మెప్పు పొందేందుకు ముఖ్యమంత్రి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రవీందర్ రావు ఎస్సారెస్పీ కెనాల్ భూమిని అక్రమముగా ఆక్రమించుకున్నారని, తాను నిర్మించుకున్న విలాసవంతమైన భవనానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని ఇవే కాకుండా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తి ఇతరుల గురించి మాట్లాడే నైతిక విలువ లేదని విమర్శించారు. తన అవినీతిపై త్వరలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రవీందర్ రావు తన వెంట తిరిగే విలువ లేని వ్యక్తుల చేత కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులైన నన్ను విమర్శించడం, స్థాయికి దిగజారి మాట్లాడడం ఉపేక్షించేది లేదని, తక్షణమే వారు క్షమాపణ చెప్పి తప్పులను ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. వారినిపై చేసిన ఆరోపణలు నిరూపించాలని, లేకుంటే వారికి బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు.ఎస్సీ, ఎస్టి, బీసీ లను బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను ఉద్యమ నాయకులను నువ్వెలా మోసం చేసినవో నా దగ్గర పక్క ఆధారాలున్నాయి.... అవన్నీ కూడా పక్కా తీస్తా ఇక నీ భారతం పట్టడం ఖాయం.. అనీ హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు బాబురావు, భానోత్ ప్రసాద్, రాజశేఖర్, గోగల మల్లయ్య, పెండ్రాల రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీలు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)ఆగస్ట్ 24, అక్షరం న్యూస్.**

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా శుక్రవారం సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయానికి గుర్తుగా ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఇస్రో చంద్రయాన్-3 అంతరిక్ష యాత్ర చేపట్టి ఆగస్టు 23వ తేదీ ల్యాండర్ను చంద్రుడిపై దింపిందన్నారు. విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలవైపు మొగ్గు చూపేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, అంతరిక్ష పరిశోధన అభివృద్ధి మానవాళికి కలిగే ఉపయోగాలు తదితర విషయాలను విద్యార్థులకు వివరించడంతో పాటు చంద్రయాన్-3 ప్రయోగ విజయంతో విశ్వవ్యాప్తంగా ఉన్న భారతీయులు గర్వించేలా కృషిచేసిన అంతరిక్ష శాస్త్రజ్ఞులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అంతరిక్షంపై చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకటేశం, రాయల్ల నవీన్, ఏనుగు నరేందర్ రెడ్డి, నోముల వేణుగోపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల డైరెక్టర్ కృష్ణప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోహెడ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బి. అభిలాష్



కోహెడ/సిద్దిపేట,ఆగస్టు 24 (అక్షరం న్యూస్)

కోహెడ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి. అభిలాష్ తదానంతరం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ విజయ్..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24( అక్షరంన్యూస్)



ప్రభుత్వ విప్, అలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. తల్లాడ మండల అక్షర విజేత రిపోర్టర్ శనివారం యాదగిరిగుట్ట క్యాంప్ ఆఫీస్ లో వారిని కలిసి గడిచిన ఎమ్మెల్యే ఎన్నికలలో గెలుపొంది, ప్రభుత్వ విప్ గా పదవి పొందిన ఐలయ్యకు విజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. రిపోర్టర్ గా మంచి స్థాయికి వెళ్లాలని ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.

## ఎస్ బి ఐ టి లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే...







ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24 అక్షరంన్యూస్

ఖమ్మం స్థానిక ఎస్బిఐటి అటానమస్ కళాశాలలో గురువారం 2020-24 బీటెక్ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెఎన్టియు ప్రొఫెసర్ బి వి రామ నరేష్ మాట్లాడుతూ కళాశాల అందించిన విద్యాపరమైన మరియు నైపుణ్యాభివృద్ధి పరమైన శిక్షణను ఉపయోగించుకుని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రఖ్యాత సంస్థలతో విద్యార్దులలో నైపుణ్యతను పెంపొందించి అత్యధిక ప్లేస్ మెంట్స్ అందిస్తున్న ఎస్బిఐటి కళాశాలను ఈ సందర్భంగా అభినందిస్తూ గత 21 సంవత్సరాలుగా ఖమ్మం మరియు పరిసర ప్రాంత విద్యార్థులకు ఉత్తమ సాంకేతిక విద్యను అందిస్తూ, ఈ సంవత్సరం న్యాక్ ఏ ప్లస్ మరియు ఎటానమస్ హొదాను సాధించటం గర్వకారణం అన్నారు .ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశను ముగించుకుని ఉద్యోగ దశలోకి అడుగుపెడుతున్న విద్యార్థులను , దీనికి కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి మాట్లాడుతూ, సమకాలీన అంశాలకు సంబంధించిన వివిధ కోర్సులలో ట్రైనింగ్ పొందుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజ్ కుమార్ ఈ సందర్భంగా విద్యార్థుల చేత గ్రాడ్యుయేషన్ ప్రమాణాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అమిత్ బిందాజ్, డైరెక్టర్స్ జి ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఏ వి వి శివప్రసాద్, డాక్టర్ నూనెశ్రీనివాసరావు, హెచ్ ఓ డి లు డాక్టర్ టి. చరణ్ సింగ్, జి సురేష్ అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్క్ పేడ్ ద్వారా పెసర పంటను కొనుగోలు చేయాలి.

### సిపిఐ రైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి..





ఖమ్మం/ వైరా ఆగస్టు 24 (అక్షరంన్యూస్)

రైతుల పండించిన పెసర పంటను ప్రభుత్వం మార్క్ పెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు కొనిజర్ల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ మాట్లాడుతూ రైతులు అనేక కష్టాలు నష్టాలతో పెసర పంట పండించి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడానికి మార్క్ పేడ్ కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. పెసర పంట దళారీల పాలు కాకుండా ప్రభుత్వం మద్దతు ధరకు పెసలు కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిపిఐ కార్యదర్శి స్వర్ణ రమేష్ రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య నాయకులు చింతల్ ఆది రెడ్డి ద డి పిన్ని వెంకటేశ్వర్లు పుట్ట సత్యనారాయణ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



ఖమ్మం /తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలతో, అమ్మాయిలు గొల్లభామల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉట్టి కొట్టారు. కృష్ణుని పాటలకు ఘనంగా నృత్యాలు చేశారు. గొల్ల భామలు ఆటపాటలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుని యొక్క గొప్పతనాన్ని, ఆయన లీలలను పిల్లలకు చక్కగా వివరించారు. ఉత్తమ పాత్రధారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ నివేదిత, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జీలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన ఖమ్మం ఎంపీ..

### జిల్లా పర్యటనకు రావాల్సిందిగా కోరిన రఘురాం రెడ్డి, మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన తండ్రి, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా.. ఆధ్యాత్మికం, పర్యాటకంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఇటు ఖమ్మం ఖిల్లా, దక్షిణ ఆసియాలోనే పెద్దదైన బౌద్ధ స్థూపం, కూసుమంచి లో కాకతీయులు నిర్మించిన శైవాలయం.. అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానంతో పాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సింగరేణి, పలు కేంద్రీయ పరిశ్రమలు, ప్రాజెక్టులు, అటవీ సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. తమరు రాష్ట్ర గవర్నర్ గా.. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తే.. మరింత ప్రాచుర్యం లభిస్తుందని, వీలైనంత త్వరగా రావాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్పందిస్తూ.. తప్పకుండా వీలైనంత త్వరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తానని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి మాటిచ్చారు. ఎంపీ స్పందిస్తూ.. గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గడల జానకమ్మ నివాళులర్పించిన..మాజీ సర్పంచ్ పరికిపల్లి శ్రీనివాస్



ఖమ్మం/ వైరా ఆగస్టు 24 (అక్షరంన్యూస్)

తనికెళ్ల గ్రామానికి చెందిన గడల జానికమ్మా ఇటీవల మృతి చెందారు. శనివారం వారి నివాసం నందు ఆమె దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద మునగాల మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను ఆ ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళిలు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలోగడల నరేందర్ మత్యసేక అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు ఉటుకూరి రంజిత్ కావూరి శ్రీను పాపాగంటి చిన్నబాబు పదిమల నరేష్ తదితరులు ఉన్నారు.

## రాజకీయ లబ్ది కోసమే బీఆర్ఎస్ ధర్నాలు..

### కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



ఖమ్మం/ వైరా ఆగస్టు 24 (అక్షరంన్యూస్)

రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ హామీ నెరవేర్చడంతో బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక అసూయతో రాజకీయ లబ్ది కోసం ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 50వేల రూపాయలు అయిన మాఫీ చేసిందా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు హడావుడి చేసి అనుమతులు లేని పనులకు కేవలం పేపర్ల ప్రకటనలు ఇచ్చుకొని ఎన్నికల్లో లబ్ది పొందాలని చూశారని ప్రజలు బుద్ధి చెప్పిన బీఆర్ఎస్ నాయకుల తీరు మారలేదని అన్నారు.. ఆనాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేసిందో నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హామీ ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల హామీ నెరవేర్చిందని సాంకేతిక సమస్యలతో రుణమాఫీ కానీ వారు ఆందోళన చెంది మోసపూరిత బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులు స్థానిక వ్యవసాయ శాఖాధికారి కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు అందిచాలని, అర్హులైన ప్రతి రైతుకు చెప్పిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేసి తీరుతుందని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు.

## అంగన్ వాడీ కేంద్రాల పునర్నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలి

### జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 24:

అంగన్వాడీ కేంద్రాల పునర్నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అదనపు కలెక్టర్ పింకేష్ క మార్ అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి, ఫతేషాపూర్ అంగన్వాడీ కేంద్రాలను ఆయన శనివారం సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పునర్నిర్మాణంలో వంట గది, గోడలపై బొమ్మల పెయింటింగ్, ప్రహారీ గోడ, తాగు నీరు, టాయిలెట్స్ తదితర పనులలో నాణ్యత పాటిస్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. నాణ్యత లోపించితె సహించేది లేదని ఆయన అన్నారు కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పీఆర్ ఎఇ శ్రీనివాస రావు, సీడీపీవో ఫ్లోరెన్స్, సూపర్ వైజర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## యువతికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

### యువతి న్యాయ పోరాటానికి ప్రజా సంఘాల మద్దతు



హనుమకొండ/భీమదేవరపల్లి/ ఆగస్టు 24(అక్షరం న్యూస్):

ప్రేమించి సహజీవనం చేసి ఇప్పుడు తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తి ఇంటిముందు న్యాయపోరాటం చేస్తున్న యువతికి పలు సంఘాలు, పార్టీల నాయకులు శనివారం సంఘీభావం తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో బొల్లంపల్లి రంజిత్ ఇంటిముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండెపూడి గ్రామానికి చెందిన చిడిపి చంద్రకళ గత కొన్ని రోజులుగా న్యాయ పోరాటం చేస్తుంది. పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన ఇప్పటివరకు అతని ఆచూకీ దొరకలేదని యువతి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసారని, రంజిత్ అతని అన్న రాజు, తల్లిదండ్రులు రాంచంద్రం, కనకలక్ష్మీ, అక్కలు ధనలక్ష్మి, రమాదేవి తప్పుచేయకుంటే తప్పించుకు తిరగడం ఎందుకని ఆయా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. యువతికి న్యాయం జరిగే వరకు ఆమెకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డ్యాగల సారయ్య, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంఛార్జీ మాట్ల వెంకటస్వామి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, నాయకులు మాడుగుల అశోక్, అంబాల చక్రపాణి, పచ్చునూరి కరుణాకర్, కండె చిరంజీవి, మాడుగుల పోచయ్య, మాడుగుల రాజు, గొర్రె సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మాలలను మనువాదులతో పోల్చడం మందకృష్ణకు తగదు?



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం:సుప్రీంకోర్టు ఏ బి సి డి వర్గీకరణకు సానుకూలంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఈ తీర్పు రాజ్యాంగం విరుద్ధమని మాల మహానాడు ఆగస్టు 21వ తారీఖున భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది ఆ బంధు సంపూర్ణంగా భారత దేశం మొత్తం మాలలు మాల ఉప కులాలు మరియు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ కూడా బంద్కు సహకరించారు దీనిని చూసిన మన మిత్రుడు మంద కృష్ణ మాదిగ ఏం మాట్లాడాలో తెలియక మాలలను మనవాదులుగా చిత్రీకరించడం సరైనది కాదు తన పద్ధతి మార్చుకోవాలని మనువాదులకు కొమ్ము కాసేది మందకృష్ణ మాదిగ ఎందుకంటే బిజెపితో లాలూచీపడి రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నది కృష్ణ మాదిగ మాలలు ఒక సామాజిక విప్లవ భావాలు కలిగి ఉద్యమాలలో ఉండి పనిచేసేవారు నాటి నుండి నేటి వరకు అంటరానితనాన్ని ఎదుర్కొంటున్న మాలలను మనవాదులతో పోల్చడాన్ని ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ఒక ప్రకటనలో ఖండించారు మాలలు మొదటి నుండి అంబేద్కర్ ఆలోచన విధానానికి కట్టుబడి ఉన్నారని మనువాదానికి దూరంగా ఉన్నారని మందకృష్ణ మాదిగ తెలుసుకోవాలి. ఈ దేశంలో బహుజనులంతా ఐక్యంగా ఉండాలని రాజ్యాధికార దిశగా ప్రయాణం చేయాలని మాలలు అంటున్నారు 21 ఆగస్టు 2024న జరిగిన భారత్ బంద్ కు భారతదేశంలో చరిత్ర సృష్టించింది అని అన్నారు 1965లో లోకుమార్ కమిషన్ 2007లో ఉషా మేర కమిషన్ ఎస్సీ వర్గీకరణ చేయమని చెప్పలేదు వర్గీకరణ చేయమని కమిషన్ చెప్పినట్టు మందకృష్ణ అసత్య ప్రచారం చేస్తున్నారు కానీ ఉషా మేర కమిషన్ కింద ఉన్న వర్గాలకు ప్రత్యేక ప్యాకేజీల ద్వారా వారిని అభివృద్ధి చేయాలని మరియు నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ కూడా వర్గీకరణ వద్దని చెప్పింది 2004లో సుప్రీంకోర్టు కూడా వర్గీకరణ సరైన మార్గం కాదని ఇతర మార్గాల ద్వారా అభివృద్ధి చేయాలే తప్ప సరైన పద్ధతి కాదని ఆనాడు ఏబిసిడి వర్గీకరణ కొట్టి వేయడం జరిగింది కానీ 1991 లో రామచంద్ర రాజ్ కమిషన్ 1996లో మరియు 1981 జనాభా లెక్కల ప్రకారం తప్పుడు నివేదికను ఇచ్చారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆర్టికల్ 338 ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్ సంప్రదించాలని 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీలంతా ఒకటే అని వర్గీకరణ చల్లదని సుప్రీంకోర్టు తీర్పించింది అలాగనే 2010లో పంజాబ్ హైకోర్టు కూడా వర్గీకరణ చల్లదని ఇలాంటి తీర్పే ఇచ్చింది 341 ఆర్టికల్ ను ఉద్దేశించి బాబా సాహెబ్ అంబేద్కర్ 1948లో రాష్ట్రాలకు వర్గీకరణ చేయొద్దని క్లియర్ గా చెప్పడం జరిగింది సుప్రీంకోర్టులో క్రిమిలేయర్ గురించి ఎవరు పిటిషన్ వేయలేదు అయినా గాని సుప్రీంకోర్టు క్రిమిలేయర్ గురించి తీర్పు ఇవ్వడం ఆశ్చర్యం కలిగించింది ఇది మనువాదుల కుట్రలో భాగం కేంద్ర గవర్నమెంట్ ఆడిస్తున్న నాటకంలో మందకృష్ణ మాదిగ ఒక కులాన్ని టార్గెట్ చేసి మాట్లాడడం శోచనీయం మంద కృష్ణ మాదిగ గుర్తు చేసుకోవాల్సిన విషయం కారంచెడు నీరుకొండ 10 కుంపలాంటి గ్రామాల్లో మాదిగలపై ఆదిపత్య కులాలు చేసిన భౌతిక దాడులను ఎదిరించి మాదిగలకు అండగా నిలిచి ఉద్యమంలో మాలలు క్రియాశీలక పాత్ర పోషించారు ఎలాంటి మాలల గురించి మంద కృష్ణ మాదిగ విమర్శించటం మాలలపై విషం చిమ్మటం మానుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ కరాటే వేణు జిల్లా నాయకులు చిరంజీవి కొట్టే నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ గోడ పత్రికలను విడుదల చేసిన... వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్..





**ఖమ్మం/ వైరా ఆగస్టు 24 (అక్షరంన్యూస్)**

వైరా స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాలలోని ఓపెన్ స్కూల్ సొసైటీ గోడ పత్రికను మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమిషనర్ వేణు, స్థానిక ఎస్సై వంశీ భాగ్యరాజ్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదువు మధ్యలో మానివేసిన వారు మహిళలకు, వృత్తులలో, వ్యాపార రంగంలో, ఉన్నవారికి ఉద్యోగులకు ఈ విధానం చాలా ఉపయోగకరమని ఈ సర్టిఫికెట్ కు ప్రభుత్వ గుర్తింపు ఉందని, ఈ సర్టిఫికెట్ ఉన్నత చదువులకు , ఉద్యోగాలకు అర్హత కల్పిస్తుందని అన్నారు. స్థానికంగా ఉన్న క్రాంతి జూనియర్ కళాశాలలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు, పొదిలి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు సందేహాలకు.9440504644, 9014584714 ,9948707632., 6281106157 ఈ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన రాంబాబు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఆగస్టు 24:**

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు శనివారం మాజీ జెడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్, సీనియర్ నాయకుడు మారుజోడు రాంబాబు రఘునాథపల్లి మండలానికి చెందిన పలువురికి పంపిణీ చేశారు, సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు, ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చేవరకు పోరు ఆగదు

**హౌసింగ్ కమిటీ నిర్లక్ష్య ధోరణి మారాలి..**
**ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు సూచన..**
**డైరెక్టర్ల ఇంటిని ముట్టడించి నిరసన తెలిపిన జర్నలిస్టులు..**
**ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్..**
**వారం రోజుల్లోగా హౌసింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని అల్టిమేటం.**





**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్)**

400 మంది జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు, గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని, వారి ఆశలపై నీళ్లు చల్లే విధంగా హౌసింగ్ కమిటీలోని కొందరు సభ్యులు వ్యవహరిస్తున్న తీరు మారాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు హెచ్చరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమేష్ బాబు మాట్లాడుతూ.. ఇళ్లస్థలాల ప్రక్రియ రోజు రోజుకు తీవ్ర జాప్యం కావడం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కమిటీలో ఇష్టం లేనివారు తక్షణమే తప్పుకోవాలని, కమిటీలో ఉన్నవారు బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాలయాపన చేస్తూ గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

హౌసింగ్ కమిటీ మార్పు అనివార్యమైతే ఆ దిశగా నూతన కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కమిటీలో మార్పులు చేర్పులు అవసరమైతే అదనంగా మరి కొంతమంది సభ్యులను కమిటీలోకి చేర్చుకోవాలని సూచించారు. కమిటీలో కొందరు వ్యక్తుల మధ్య బేధాభిప్రాయాలు వచ్చి సమన్వయ లోపం తో సమావేశాల నిర్వహణకు కాలయాపన జరుగుతున్నట్లు వస్తున్న ప్రచారానికి స్వస్తి పలకాలని కోరారు. జర్నలిస్టుల ఆకాంక్ష నెరవేరేవరకు ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోగా తక్షణమే హౌసింగ్ కమిటీ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని లేనిపక్షంలో ప్రెస్ క్లబ్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని అందుకు హౌసింగ్ కమిటీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లిడైరెక్టర్ల ఇంటి ఎదుట గాంధీ గిరి తరహా జర్నలిస్టుల నిరసనలి :ఇళ్ల స్థలాల ప్రక్రియలో హౌసింగ్ కమిటీ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హౌసింగ్ కమిటీ డైరెక్టర్ల ఇంటి ఎదుట మొదటి విడతలో గాంధీ గిరి తరహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హౌసింగ్ కమిటీ డైరెక్టర్లు సివిఆర్ శ్రీనివాస్ కు గులాబీ పువ్వులు అందజేసి నిరసన వ్యక్తం చేశారు. మరో డైరెక్టర్ మాటేటి వేణు నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ కు జర్నలిస్టులు వెళ్లగా ఆ సమయంలో వేణు లేకపోవడంతో అతను నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ గేటు వద్ద రోజా పూలతో నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకూ తమ వంతు కృషి చేయాలని డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సమావేశం జరుగుతుండగా హౌసింగ్ కమిటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఖదీర్, డైరెక్టర్ కనకం సైదులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబుకు ఫోన్ చేసి జరిగిన పరిణామాలపై జర్నలిస్టుల సమక్షంలో లౌడ్ స్పీకర్ ద్వారా వివరణ ఇచ్చారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, కెరటం నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మహిళా జర్నలిస్ట్ లు ఈశ్వరి, శ్రీదేవి, జర్నలిస్ట్ నేతలు పానకాలరావు, వెంకటకృష్ణ, తిరుపతిరావు, గోవింద్, నరేంద్ర, బండి కుమార్, పులి శ్రీను, ఉత్కంఠం శ్రీను, అక్షర విక్షణం రమేష్, హుస్సేన్, వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఖాసిం, ఉపేందర్, వేణుగోపాల్, వెంకట్, గణేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగ అపహరణ..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్)**

తిరుమలాయపాలెం :మండలంలోని ఏలువారిగూడెం పంచాయతీ లో శుక్రవారం రాత్రి సమయంలో ఈలు వారి గూడెం గ్రామానికి చెందిన యల్మారెడ్డి మంగారెడ్డి వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న 25 కెపాసిటీ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి తీగ చోరికి గురైంది. ట్రాన్స్‌ఫార్మర్ కు విద్యుత్ సరఫరా నిలిపివేసి అనంతరం ఆ ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగను చోరీ చేశారు. ఇటీవల ఇలాంటి ఘటనలు పెరిగాయి. గుర్తు తెలియని దొంగలు దిమ్మెల మీద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కిందకు పడవేసి అందులో ఉన్న రాగి తీగ, ఆయిల్‌ను తీసుకువెళ్తున్నారు. తిరిగి ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించాలంటే.. 20 రోజుల సమయం పడుతోందని రైతు లు వాపోతున్నారు. దీనిపై రైతులు విద్యుత్‌శాఖ అది కారులకు ఫిర్యాదు చేయడం తో బచ్చోడు ఏఈ జిల్లా శంకర్ ఫిర్యాది మేరకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికైనా పోలీసులు

**ఈ చోరీలను నిలువరించాలని రైతులు కోరుతున్నారు.**

## ఎన్టిపిసి రామగుండం అధికారుల సంఘం అధ్యక్షుడిగా మహేంద్ర కుమార్



**జ్యోతి నగర్ ఆగస్టు 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం అధికారుల సంఘం నియర్ నూతన అధ్యక్షుడిగా మహేంద్ర కుమార్ ప్రధాన కార్యదర్శిగా నితీష్ కుమార్. శనివారం స్పందన రిక్రియేషన్ క్లబ్లో రహస్య బ్యాలెట్ పద్ధతిన జరిగిన ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులందరూ వారి మెజారిటీతో విజయం సాధించారు. అధ్యక్షుడిగా మహేంద్ర కుమార్ 301 ఓట్లు సాధించి ఎస్ఎన్ షైన్ 151 పై భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఉమామహేశ్వర్ 192 పై నితీష్ కుమార్ 260 గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా కే రాంబాబు 168 పై మదన్ వైష్ణవ 2008 ఓట్లు తో గెలుపొందారు. జాయింట్ సెక్రటరీ గా మనిష్ కుమార్ 186 పై మీ రాజేష్ 266 విజయం సాధించారు. మెఫీ మూడవ మెంబర్గా పి విశ్వనాథ్, నాలుగవ మెంబర్గా రవి ఉప్పాల ఐదవ మెంబర్గా ప్రదీప్ కుమార్ మండల్ గెలుపొందగా పి.ఆర్ సెక్రటరీగా మణిదీప్ సింగ్ లాంబ కోశాధికారి గా శుభానంద్ తివారి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను ఎన్నికల అధికారి సతీష్ చందర్ తదితరులు నిర్వహించారు. ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టు అధికారులందరూ పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొన్నారు. గత వారం రోజులుగా ప్రచారంతో ఎన్టిపిసి అధికారుల సంఘం ఎన్నికలు రసవత్తరంగా మారాయి. రెండు సంవత్సరాల కాల పరిమితికి గాను ఎన్నికలు జరిగాయి.

# నియోజకవర్గంలో వంద శాతం సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపీన...



**రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నియోజకవర్గంలో వంద శాతం సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి ఖమ్మం నగరం 2వ డివిజన్‌లోని పాండురంగపురం నందు నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్లు ప్రగతి సూచికలని, నియోజకవర్గ పరిధిలో అవసరమున్న ప్రతిచోట రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, నిర్ధారిత సమయంలోగా పనులు పూర్తయ్యేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రహదారి పనుల్లో గృహాలు ఉన్న చోట డ్రైన్ల పనులు పూర్తి చేయాలన్నారు. నగరం అందంగా, పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవరించాలన్నారు. కొత్తగా ఇండ్లు నిర్మించుకుంటున్న కాలనీలకు రోడ్డు మార్గాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల సమయం కావున పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, నీటి నిల్వలు లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి, నల్లమల్ల వెంకటేశ్వర్లు, తుపాకుల ఎలకొండ స్వామి,కార్పోరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, పాలపు వెంకటరమణ, మారం కర్ణాకర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైనాలో ఐఫోన్లపై యాపిల్ భారీ డిస్కౌంట్స్.. ఏడాదిలో రెండోసారి.. ఎందుకంటే?



సాధారణంగా యాపిల్ ఐఫోన్ కొనాలంటే కాస్త ఆలోచించాల్సిందే. ఎందుకంటే ఆ స్థాయిలో ఉంటాయి వాటి ధరలు. ఎప్పుడో కొత్త మోడల్ వస్తే గానీ పాత మోడళ్ల ధరలు తగ్గవు. అందుకే ఐఫోన్ వాడాలనుకునేవారు ఏ ఆఫర్‌లోనో తక్కువ ధరకు వచ్చినప్పుడు వీటిని కొనుగోలు చేస్తుంటారు. అలాంటిది చైనాలో యాపిల్ ఐఫోన్ల ధరలను అమాంతం తగ్గిస్తోంది. లేటెస్ట్ మోడళ్లపైనా భారీ డిస్కౌంట్ అందిస్తోంది. అమెరికా, భారత్ తరహాలోనే యాపిల్‌కు చైనా అతిపెద్ద మార్కెట్. ప్రపంచ మార్కెట్‌లో శాంసంగ్ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్న ఆ సంస్థకు చైనాలో మాత్రం హువావే సవాల్ విసురుతోంది. తన అమ్మకాలు పెంచుకుంటూ యాపిల్ మార్కెట్ వాటాకు గండిపెడుతోంది. ఇది యాపిల్‌ను కలవరపెడుతోంది. అందుకే విక్రయాలు పెంచుకునేందుకు తంటాలు పడుతోంది. ఇందులో భాగంగా మే 28 వరకు యాపిల్ తన అధికారిక స్టోర్‌లో భారీ తగ్గింపు ధరకే ఐఫోన్లను విక్రయిస్తోంది. ఐఫోన్ లేటెస్ట్ మోడల్ అయిన ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ 1టీబీ వెర్షన్‌పై 2300 యువాన్లు (318 డాలర్లు) మేర డిస్కౌంట్ అందిస్తోంది. అంటే భారత కరెన్సీ ప్రకారం రూ.27 వేలు అన్నమాట. ఐఫోన్ 15 బేస్ వేరియంట్‌పైనా 1400 యువాన్ల (రూ.16వేలు) మేర డిస్కౌంట్ అందిస్తోంది. ఈ ఏడాదిలో ఇలా ధరలు తగ్గించడం ఇది రెండోసారి. ప్రీమియం సెగ్మెంట్‌లో యాపిల్‌కు హువావే గట్టి పోటీనిస్తోంది. ఇటీవల ఆ కంపెనీ ప్యూరా 70 సిరీస్, మేట్ 60 ఫోన్లను లాంచ్ చేసింది. హువావే విక్రయాల వృద్ధికి ఇవి దోహదపడుతున్నాయి. దీంతో ఇటీవల వెలువడిన తొలి త్రైమాసిక ఫలితాల్లో గతేడాదితో పోలిస్తే అమ్మకాల్లో 70 శాతం వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో యాపిల్ అమ్మకాలు 19 శాతం మేర క్షీణించినట్లు కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. దీంతో 2023 తొలి త్రైమాసికంలో 20 శాతంగా ఉన్న యాపిల్ మార్కెట్ వాటా.. ఈ ఏడాది 15.7 శాతానికి పడిపోయింది. హువావే మార్కెట్ వాటా 9.3 శాతం నుంచి 15.5 శాతానికి పెరిగింది. హువావేతో పాటు ఇతర చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీల నుంచి కూడా యాపిల్‌కు గట్టి పోటీ ఎదురవుతోంది. ప్రపంచవ్యాప్తంగా విక్రయాల సంఖ్యపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే యాపిల్ భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తూ వినియోగదారులను ఆకర్షిస్తోంది.

# విద్యుత్తు విధాన మార్గదర్శకాలు త్వరలో



దిల్లీ: మనదేశంలో విద్యుత్తు వాహనాల (ఈవీ) ఉత్పత్తి, వినియోగాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. ఈవీ నూతన విధాన మార్గదర్శకాలను ఆవిష్కరించడానికి సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఈవీ తయారీ సంస్థలు, బ్యాటరీలు, విడిభాగాలు, పరికరాలు ఉత్పత్తి చేసే సంస్థలతో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల శాఖ నిర్ణయించింది. రెండు నెలల్లోపే ఈ సమావేశం జరిగే అవకాశాలు ఉన్నాయి. టెస్లా వంటి అంతర్జాతీయ సంస్థలను, దేశీయంగా ఇతర పారిశ్రామిక దిగ్గజ సంస్థలను మన ఈవీ రంగంలోకి ఆకర్షించడం ప్రధాన లక్ష్యంగా, మార్గదర్శకాలను ఆవిష్కరించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు ఒక ఉన్నతాధికారి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి నెలలో ఈవీ విధానం (స్కీమ్ టు ప్రమోట్ మానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్) తీసుకువచ్చింది. ఈ విధానం కింద ప్రభుత్వం నుంచి రాయితీలు పొందాలంటే కొత్తగా మనదేశంలో పెట్టుబడి పెట్టాలి. ఇంతకు ముందు పెట్టిన పెట్టుబడికి మాత్రం రాయితీలు రావు. ఏప్రిల్‌లో దీనిపై కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశం నిర్వహించింది. టెస్లా, మరికొన్ని ఇతర సంస్థల ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. మరో దఫా పరిశ్రమ వర్గాలతో సమావేశం నిర్వహించి, ఆ తర్వాత మార్గదర్శకాలను జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్తగా ఈవీ ప్రాజెక్టుపై 500 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4150 కోట్ల) పెట్టుబడి పెడితే, పన్నుల భారం తగ్గటంతో పాటు, పలు రాయితీలు లభిస్తాయి. ఈ విధానం ప్రకారం రాయితీలు ఆశించే సంస్థలు, ఈ ఏడాది జులై 31 తర్వాత ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవచ్చు. నాలుగు నెలల పాటు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆ తర్వాత ఆయా సంస్థల అర్హతలను పరిశీలించి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. అటువంటి సంస్థలు మూడేళ్లలో తమ ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించాల్సి ఉంటుంది. అయిదేళ్లలో కనీసం 50 శాతం డీవీఏ (దేశీయంగా విలువ జతచేయాలి) సాధించాలి. అంటే ఆ మేరకు విడిభాగాలను మనదేశంలో ఉత్పత్తి చేయాలి.

# నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ ఏ 22,455

ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 100 పాయింట్లు నష్టపోయి 73,906 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 46 పాయింట్లు కుంగి 22,455 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.31 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ, విప్రో, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. నెస్లే ఇండియా, ఎం అండ్ ఎం, హెచ్‌యూఎల్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు అత్యధికంగా నష్టపోతున్న జాబితాలో ఉన్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. ఆసియా-పసిఫిక్ సూచీలు నేడు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు శనివారం జరిగిన ప్రత్యేక సెషన్‌లో నికరంగా రూ.93 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.153 కోట్ల వాటాలను అమ్మేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 83.21 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# కుర్తా డిజైను వెనక్కీ చేరింది

అందమైన పెండెంట్లు చేతిపైన చేరిపోతే... ప్రత్యేక సందర్భాలకు ఎంచుకునే కుర్తాలు ఇంకాస్త వైవిధ్యంగా వచ్చేస్తే... మెళ్లో వేసుకునే గొలుసు జుట్టుకు సింగారమైతే...నలుగురిలో మనమే ఫ్యాషన్ ఐకాన్‌గా మారిపోతాం కదూ... ఆ గుర్తింపును తెచ్చేందుకే ఫ్యాషన్ మాంత్రికులు కొన్ని ప్రయోగాలు చేస్తున్నారిప్పుడు. బ్లవుజుల్ని కుట్టించుకుంటున్నప్పుడు చేతులకు ఫలానా డిజైను ఉండాలనీ.. వీపుభాగంలో టాజిల్స్ పెట్టాలనీ, డోరీ కావాలనీ.. ఎంబ్రాయిడరీవర్క్ చేయాలనీ.. రకరకాలుగా చెప్పేస్తుంటాం కదూ. ఇప్పుడు అదే వర్క్‌ను కుర్తాల వీపు భాగానికీ చేయించుకుంటున్నారు ఫ్యాషన్ ప్రియులు. అంటే - ప్రత్యేక సందర్భాల్లో ఎంచుకునే కుర్తాలకు ముందువైపు ఎంత వర్క్ చేసినా... వెనుకవైపు దాదాపు సాదాగానే వదిలేస్తుంటారు డిజైనర్లు. అలా వదిలేయకుండా ఏదో ఒక వర్క్ చేస్తే... లుక్ అదిరిపోతుందనే ఉద్దేశంతో కుర్తా వీపుభాగంపైన ఇలా ఎంబ్రాయిడరీ వర్క్ చేయించుకుంటున్నారు. అక్కడితోనే ఆగిపోకుండా డోరీలకు బదులుగా రకరకాల టాజిల్స్‌నూ పెట్టించేసుకుంటున్నారు. ఈ కుర్తాలన్నీ అలా డిజైను చేసినవే. పెండెంట్ టాటూలు నచ్చాయా...చిన్నగా ఉండి, రంగురంగుల్లో మెరిసే పెండెంట్లు సాదా చెయిన్లకు మంచి కాంబినేషన్ అవుతాయి కదూ. అలాంటి రంగురంగుల పెండెంట్లే ఇప్పుడు చేతులపైనా చేరిపోతున్నాయి. అదెలాగంటారా... టాటూల్లో కొత్తగా వచ్చేస్తున్న ట్రెండ్‌లో భాగంగా రంగురాళ్లను పోలిన టాటూలను పెండెంట్ రూపంలో శరీరంపైన వేయించుకునేందుకు ఆసక్తి చూపిస్తోంది ఈతరం. 'జ్యువెలరీ పెండెంట్ టాటూ'ల పేరుతో పిలుస్తున్న వీటిని చూసినప్పుడు అచ్చంగా రంగురంగుల రాళ్ల పెండెంట్లను శరీరంపైన అలా ఎలా పడిపోకుండా అతికించుకున్నారబ్బా అనేంత సహజంగా కనిపిస్తాయివి. ఆ లుక్‌ను తీసుకొచ్చేందుకు టాటూ ఆర్టిస్టులు కూడా అలాంటి రంగుల్ని ఎంచుకుంటూ వాటికి బంగారు నగిషీలను అద్దుతూ త్రీడీలుక్ తెచ్చేందుకు రెడీ అయిపోతున్నారు. తలకీ ఉన్నాయి చెయిన్లు... పిల్లల జుట్టుకు పెట్టేందుకు హెయిర్‌బ్యాండ్లు ఎప్పటినుంచో అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు కేవలం రంగురంగుల్లోనే వచ్చిన ఆ హెయిర్‌బ్యాండ్లు సైతం ఈతరం మెచ్చేలా మెత్తని వస్త్రంతో, బొమ్మలతో, పూసలతో, చీకట్లో వెలిగే విధంగా.. ఇలా బోలెడన్ని మోడళ్లలో రావడమూ తెలిసిందే. ఇప్పుడు ఆ హెయిర్‌బ్యాండ్‌లనే ఇంకాస్త మార్చి.. ఇదిగో ఇలా పెద్దవాళ్లకోసం తయారుచేస్తున్నారు ఫ్యాషన్ డిజైనర్లు. 'హెడ్‌చెయిన్స్' పేరుతో వస్తున్న వీటికి ఎలాస్టిక్ లేదా హుక్స్ ఉంటాయి. దాంతో ఇవి చూడ్డానికి బ్రేస్‌లెట్‌లా చిన్నసైజు నెక్లెస్‌ల మాదిరిగా కనిపిస్తాయి. వీటిని తలపైన హెయిర్‌బ్యాండ్ తరహాలో పెట్టుకుని హుక్కుల్ని జుట్టుకు తగిలించుకుంటే సరిపోతుంది. ఈ హెడ్‌చెయిన్లలో సాదా డిజైనుతోపాటు.. కుందన్లూ రంగురంగుల రాళ్లూ ముత్యాలూ పొదిగినవీ.. వంటివెన్నో ఉన్నాయి.



# కాఫీ తాగితే ఏమవుతుందో తెలుసా?



ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మన చేతులను ఆక్రమించేది కాఫీ. ఒక కప్పు కాఫీ లేకుండా మీ రోజును ప్రారంభించడం కష్టమని మీరు భావిస్తున్నారా? రోజంతా రిఫ్రెష్‌గా ఉండేందుకు కాఫీ సహాయపడుతుంది. ఇది మైకము మరియు బద్ధకాన్ని ప్రేరేపించినప్పుడు, ఇది మీకు చాలా అవసరమైన పానీయం. కానీ మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, విషయాలు మీకు ఒకే విధంగా ఉండకపోవచ్చు. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవడానికి అనుసరించాల్సిన అంతులేని పరిమితులు ఉన్నాయి. ఒక కప్పు కాఫీ అన్నింటినీ సరిచేయగలదని తిరస్కరించడం లేదు మరియు ఒక కప్పు కాఫీ బరువు, ఒత్తిడి, అలసట మరియు క్యాన్సర్ అవకాశాలను నిర్వహించడంలో సహాయపడుతుందని మద్దతు ఉంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది సురక్షితమేనా? అనేది ప్రశ్న. ఈ కథనాన్ని చదవండి మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ మంచిదా? కాదా? దాని గురించి ఇక్కడ తెలుసుకుందాం. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ సురక్షితమేనా? మధుమేహ వ్యాధిగ్రస్తులు 'ఏం తినాలి' మరియు 'ఏం తినకూడదు' అనే అంశం చాలా కాలంగా చర్చనీయాంశమైంది. కానీ కాఫీ మరియు టీ వంటి కెఫిన్ పానీయాల విషయానికి వస్తే, మనం తరచుగా హానిని చూడకుండా ఈ సమ్మేళనాల ప్రేమకు లొంగిపోతాము. కానీ మధుమేహం విషయానికి వస్తే, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది, ఇది టైప్ 1 డయాబెటిస్‌కు కారణమవుతుంది లేదా ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించదు, ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇన్సులిన్ ప్రాథమికంగా ప్యాంక్రియాస్ ద్వారా స్రవించే హార్మోన్. ఇది కణాలలోకి చక్కెరను ప్రసరింపజేయడంలో సహాయపడుతుంది, ఇక్కడ అది సమర్థవంతంగా శక్తిగా మార్చబడుతుంది. గుండె వ్యాధి శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయలేనప్పుడు లేదా సరిగ్గా ఉపయోగించలేనప్పుడు, ఆహారం నుండి గ్రహించిన చక్కెర రక్తంలో పెరుగుతుంది. ఇది అలసట, అధిక మూత్రవిసర్జన మరియు దాహం యొక్క భావాలకు దారితీస్తుంది. అలాగే, దీర్ఘకాలిక మధుమేహం గుండె జబ్బులు, దృష్టి నష్టం మరియు మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.

**కాఫీ మీ చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందా?**

సహజంగా చురుకుదనాన్ని మెరుగుపరచడానికి, బరువును నిర్వహించడానికి మరియు మీకు తక్షణ శక్తిని అందించడానికి కాఫీ తగినంత ఆరోగ్యకరమైనది. మధుమేహం విషయానికొస్తే, కాఫీ రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణం కాదు. కానీ చక్కెర, పాలతో చేసిన క్రీమ్, ఐస్ క్రీమ్‌లు లేదా క్రీమ్ చీజ్ వంటి సంకలితాలు కాఫీలోని పోషక విలువలను తగ్గిస్తాయి. ఇది చక్కెర స్థాయిలలో అసమతుల్యత మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగిస్తుంది. అధ్యయనాల ప్రకారం, కాఫీలో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్యం మరియు వ్యాధికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తుంది. అయితే, మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు కాఫీ మరియు ఇతర కెఫిన్ ఆధారిత పానీయాల తీసుకోవడం మితంగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే ఇది రక్తపోటు స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి**

మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ ప్రభావం గురించి అనేక అధ్యయనాలు ఉన్నాయి. ఒకసారి కాఫీ తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది, అయితే ఇతర పరిశోధనలు చక్కెర మరియు పాలు జోడించకుండా కాఫీ తాగడం వల్ల సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించవచ్చని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ తాగడం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

**ముగింపు గమనిక**

నిజానికి, కొన్ని అధ్యయనాల ప్రకారం, కెఫీన్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని మరియు చివరికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నమ్ముతారు. మార్గదర్శకాల ప్రకారం, మధుమేహం ఉన్న వ్యక్తులు ప్రయోజనాలను పొందేందుకు మరియు సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి కాఫీని మితంగా తీసుకోవాలి.



# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కురుమ సంఘం సభ్యులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 24/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కురుమల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం సభ్యులు శనివారం కార్పొరేటర్ సాగర్ గౌడ్, కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నూతన అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్ ను ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్, గండిపేట్ మండల కురుమ సంఘం అధ్యక్షుడు ఈదలకంటి యాదయ్య ఆధ్వర్యంలో సంఘం భవన నిర్మాణం కోసం స్థలంతో పాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపినట్లు వారు వివరించారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తిన తాను ప్రభుత్వం తరపున సహాయం అందిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు కె.నరేష్ కుమార్, మల్లేష్, విజయ్ కుమార్, కె వెంకట్, పి రమేష్, జనరల్ సెక్రటరీ లు కె.లక్ష్మణ్, కె.సత్యనారాయణ, ఎస్.విట్టలయ్య, ఎం.జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులు డి.బాలకృష్ణ, పి మనోహర్, పి బాలరాజు, ఎం .సతీష్, ఏ సాయికాంత్, ఎం శ్రీశైలం, బి ఆంజనేయులు, కె సత్యనారాయణ, ఏ శ్రీశైలం, బి రమేష్, టీ నర్సింలు, జి కృష్ణయ్య, వి.వెంకటేష్, కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలతో ఆదర్శంగా బీజేఎంసీని తీర్చిదిద్దడం జరుగుతుంది: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 24/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను చేరువ చేసేందుకు చొరవతో పనిచేస్తున్నానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని వివరించారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆయన రూ.9.13 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కిస్మత్‌పూర్, దర్గా, అభ్యుదయ నగర్, పి ఎన్ టి కాలనీ, ద్వారకా నగర్, మల్లికార్జున కాలనీ, చండీకానగర్ కాలనీలలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్ నిర్మాణానికి, యుజిడి, సిసి రోడ్లు, బీటి రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చొరవతో పనిచేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. చేపట్టే అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేస్తూనే నాణ్యతకు ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్న క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి పరిష్కారానికి మార్గాలను అన్వేషిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కమిషనర్ శరత్ చంద్ర, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఉమామహేశ్వరిరెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 24/ అక్షరం న్యూస్ :** దివ్యాంగులకు మనమంతా అండగా ఉన్నామని భరోసాను ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమామహేశ్వరి రెడ్డి అన్నారు. ఈ నెల 29 వ తేదీన మేజర్ ధ్యాన్చంద్ హాకీ ప్లేయర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం రవీంద్ర భారతిలో నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ తెలంగాణ బ్లైండ్ క్రికెట్ అసోసియేషన్ అండ్ జనహిత వెల్ఫేర్ సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జితేందర్ రెడ్డి, కే శివసేన రెడ్డిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులు సమాజంలో అనేక రుగ్మతలను ఎదుర్కొంటారని అలాంటి వారిని ఇలాంటి కార్యక్రమాలతో ఉత్సాహపరుస్తూ వారికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లైండ్స్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్, అనిల్ రెడ్డి, మధు, హరీష్ కుమార్, చిరంజీవి, ఇతర 100 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.








# పాయపూర్, రంగంబంజర ప్రధాన రహదారికి మరమ్మత్తులు

**- దశరథ్ నాయక్ విజ్ఞప్తితో స్పందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24( అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని పాయపూరు, రంగంబంజరా ప్రధాన రహదారికి శనివారం మరమ్మత్ పనులు చేపడుతున్నారు. ప్రధాన రహదారి లో సైడ్ పక్కల తారురోడ్డు ఉబ్బి ఎగువ దిగువుగా మారింది. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాల ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో ఓ ద్విచక్రదారుడు రోడ్డు వల్ల ప్రమాదంశాత్తు కిందపడి మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ తల్లాడ మండల అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఆ రోడ్డుకు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. రోడ్డు పనులు మరమ్మత్తు చేయడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి దశరద్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స్థానికులు పాల్గొన్నారు.



## అభ్యుదయ నగర్ కాలనీలో స్పోర్ట్స్ పార్క్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**- బిజెయంసి ఏసీఎఫ్ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 24/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అభ్యుదయ నగర్ కాలనీవాసుల చిరకాల వాంఛను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నెరవేర్చారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని అభ్యుదయ నగర్ కాలనీలో స్పోర్ట్స్ పార్క్ ను ఏర్పాటు చేయడంను ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ స్పోర్ట్స్ పార్క్ లో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు, పిల్లల ఆటస్థలం, ఓపెన్ జిమ్, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఈ పార్కు అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేయడం సంతోషాన్నిచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కమ్యూనిటీ మీడియేటర్‌గా కె.శ్రీనివాసాచారి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 24/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ అ సిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కె శ్రీని వాసాచారి జిల్లాకమ్యూనిటీ మీడియేటర్ గా ఎంపికయ్యారు సామాజిక వివాదాలు కుటుంబ తగాదాలు వంటి వాటిని మధ్య వర్తిత్వం ద్వారా ఇరువర్గాలవారికి ఆమోద యోగ్యమైన రీతిలో పరిష్కరించడానికి కృ షి చేసే విధంగా నిజామాబాద్ జిల్లా కోర్టు సముదాయంలోని లీగల్ సర్వీస్ అథారిటీ హాల్ లో గురువారం నుండి శనివారం వర కు నూతనంగా ఎంపికైన కమ్యూనిటీ మీడి యేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించా రు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగారాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలో క్ అరాదే హాజరై నూతనంగాఎంపికైన క మ్యూనిటీ మీడియేటర్ లకు దిశానిర్దేశం చేశారు అనంతరం నూతనంగాకమ్యూనిటీ మీడియేటర్ గా ఎంపికైన శ్రీనివాసచారి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో జిల్లా కమ్యూనిటీ మీడియేటర్ గా నియ మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అంకితభావంతో పనిచేసి ఇరువర్గాల వా రికి న్యాయం చేకూరేలా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు

## మృతురాలు అమృతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 24(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన కొత్త రెడ్డి అమృతమ్మ అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు కార్యక్రమంలో గోలి లింగారెడ్డి చీకట్ల మొండయ్య సూత్రాల రవి జక్కుల వెంకటస్వామి లింగాల కిషన్ రెడ్డి కొత్తిరెడ్డి రాజిరెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ చిలుముల కిషన్‌రెడ్డి 6వ వర్ధంతి: ఘన నివాళులు



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్ట్, 24( అక్షరం న్యూస్ ):**

మెదక్ జిల్లా కౌడిపల్లి లో కమ్యూనిస్టు యోధుడు తెలంగాణ ఉద్యమ నాయకులు స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అనుముల కొండల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సుహాసిని రెడ్డి మాజీ జెడ్పిటిసిలు శేషా సాయి రెడ్డి శ్రీనివాస్ గుప్తా హబీబ్ ఖాన్ కరుణాకర్ రెడ్డి మణిదీప్ వివిధ మండలాల నాయకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో మున్నూరు కాపుల మౌన దీక్ష.....

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండల కేంద్రంలో చంద్రుగొండ మండలం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మౌన దీక్షను మున్నూరు కాపు సంఘం చేపట్టింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ కు మూడు వేల కోట్లు నిధులు కేటాయించాలని, ప్రతి నియోజకవర్గంలో మున్నూరు కాపు సంక్షేమ భవనానికి నిధులు కేటాయించాలని, కార్పొరేషన్ చైర్మన్ పదవిని పాలకవర్గాన్ని వెంటనే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పదవుల్లో సైతం మున్నూరు కాపులకు జనాభా దామాషా ప్రకారం తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అడా హక్ కమిటీ కో కన్వీనర్ లంక నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు రంగిశెట్టి రాము, కోశాధికారి అంచ కృష్ణ, సహాయ కార్యదర్శి పూసాల లక్ష్మీపతి, సీనియర్ నాయకులు పులి సత్యం, ఆకుల శ్రీనివాసరావు, గంగారం సత్యనారాయణ, గాజుల ప్రసాద్, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఆకుల రాంబాబు, భూసా శీను, మక్కా రమేష్, సుంకర రామారావు, రంగశెట్టి నరేష్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, నాగిశెట్టి సందీప తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా మహేష్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 24: బిజెపి కిసాన్ మోర్చా రఘునాథపల్లి మండల అధ్యక్షునిగా రామరాయుని బంగ్లాకి చెందిన తోట మహేష్ యాదవ్ ని నియమిస్తూ బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ శనివారంనియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,రైతుల సమస్యలపై పోరాడుతానని అన్నారు.తనపై నమ్మకంతో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా నియమించిన మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ కి,నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు డా. ఆరుట్ల దశమంత్ రెడ్డికి, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదాతలకు సర్టిఫికెట్ లను అందజేసిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్): ఇటీవలే ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో విశ్వచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం ఇచ్చిన రక్తదాతలకు బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్ లను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు . ఈ కార్యక్రమంలో విశ్వ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాపగంటి శ్రీధర్ మరియు ట్రస్టు సభ్యులు మంద సతీష్ , మన్నె సురేష్ , మోదుగు బాబు , విజయ్ , నవీన్ , కోటి తదితరులు పాల్గొన్నారు .

## నస్తీపూర్‌లో వెల్నెస్ హాస్పిటల్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్...




మెదక్, బ్యూరో, హత్నూర,ఆగస్టు, 24( అక్షరం న్యూస్ ): సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తిపూర్ గ్రామంలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నివసించారు క్యాంపులో పాల్గొన్న హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వరిగుంతం కృష్ణ ఎంపీడీవో శంకర్ ఎం పి ఓ యూసుఫ్ పాల్గొని వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క క్యాంప్ లో సుమారు 200 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ షుగర్ బీపీ వైద్య పరీక్షలు వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి లోని హెడ్ క్వార్టర్స్ కి రెఫెర్ చేసి కావాల్సిన ట్రీట్మెంట్ అధిస్తాము వెల్నెస్ హాస్పిటల్ యజమాన్యం చికిత్స అందిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ అవకాశం సంయోగం చేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్స్ మౌనిక జనరల్ వెల్నెస్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ గ్రామ పంచాయతీ సెక్రటరీ యాదయ్య ఫీల్డ్ అసిస్టెంట్ ఎలా కొండ సాయిలు హాస్పిటల్ సిబ్బంది కార్తిక్ దాస్ బాపులు శిరీష ప్రభుదాస్ రహ్మత్ కాజా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఎవరు ఆపలేరు..

**- యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ గా జక్కిడి శివ చరణ్ రెడ్డి గెలుపు ఖాయం..**
**- కాంగ్రెస్ యూత్ నాయకుడు బోడేపూడి రాజా**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్): ఖమ్మం :** యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో స్టేట్ ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న జక్కిడి శివ చరణ్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారు అనే విషయాన్ని గ్రహించి ప్రత్యర్థి అతను పై అక్రమ కేసులు బనాయించి బ్లాక్ లిస్టులో పెట్టించారని జరిగిన సమావేశంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు బోడేపూడి రాజా ఆరోపించారు . దీనిని తీవ్రంగా ఖండించారు . ఎవరెన్ని కుతంత్రాలు చేసినా అతని గెలుపు ఖాయమని అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఎవరు ఆపలేరని అన్నారు . అలాగే 2029 లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో తుమ్మా పరాశర్ గౌడ్ , అఫ్రిది , పవన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు .

# సీజనల్ వ్యాధుల దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి









**- వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి**
**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్):** సీజనల్ వ్యాధుల దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ సింగరేణి మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాల ల్లో వంటగది, పరిసరాలు పరిశీలించారు. స్టోర్ లో సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. చదువు ఎంతో ముఖ్యమైనదని, చదువుతోనే ఉన్నత స్థానం లభిస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల నిర్వహణ, శా%శీ%పిళ్ళు టి హబ్ కు పంపుతున్నది, మందుల లభ్యత ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలన్నారు.

# పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**కోహెడ/సిద్దిపేట,ఆగస్టు 24(అక్షరం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం మరియు కోహెడ మండల్ బస్వాపూర్ గ్రామం గీతాంజలి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణ గోపిక వేషధారణలో వచ్చి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు..







**- ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో లోపించిన పారిశుద్ధ్యం**
**- విద్యార్థులు విష జ్వరాలు బారిన పడుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం..**
**- వసతి గృహ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ**
**- ఖమ్మం మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన**




**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 24 (అక్షరంన్యూస్) ఖమ్మం :** నగరంలోని సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు, హాస్టల్లో వద్ద పారిశుధ్య లోపం వారికి శాపంగా మారిందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని వెంటనే పారిశుద్ధ పనులు చేపట్టాలని కోరుతూ ఖమ్మం మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు అక్కడికి భారీగా చేరుకున్న పోలీసులు విద్యార్థులను అడ్డుకున్నారు గేటు ముందు బైఠాయించిన విద్యార్థులు ఆందోళన కార్యక్రమాన్ని కొనసాగించారు అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశలో ఈ ఆందోళన ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ నగరంలోని పలు హాస్టల్లో వద్ద పారిశుధ్యం లోపించి, విద్యార్థులు విష జ్వరాలు బారిన పడుతున్నారని రామకృష్ణ పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత విద్యా వైద్య మున్సిపల్ అధికారులు మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. పలు వసతి గృహాల్లో కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని దీనిపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో సరియైన మౌలిక వసతులను కల్పించాలని మెనూ కార్డు ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, అల్పాహారాన్ని అందించాలని మరుగుదొడ్లు,మంచి నీటి సదుపాయం కల్పించాలని,ఎప్పటికప్పుడు వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వెంటనే వసతి గృహాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తిన వారికి ఏఐఎస్ఎఫ్ అండగా ఉంటుందని విద్యార్థుల సమస్యల పైన ఎల్లప్పుడూ ముందుండి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగులమేరా, మధు జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్, వంశీ, ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి బూర మనోజ్,జిల్లా నాయకులు రాకేష్, ప్రతాప్, పవన్, మౌనిక, వేద, కీర్తి, వేదన, శ్రీలత, స్వాతి, రజిని, రమ్య, తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609